# నిరాడంబరంగా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి నిరాడంబరంగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రాయచోటిలోని రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రంగస్వామికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. సోమవారం ఉదయం 10.45 గంటలకు రాయచోటిలోని వైసిపి కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు అలీ నవాజ్ ఖాన్, పిన తండ్రి గడికోట కుమార్ స్వామి రెడ్డి, న్యాయవాది జివి రాఘవరెడ్డిలతో కలసి నిరాడంబరంగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ కార్యక్రమానికి బయలు దేరిన శ్రీకాంత్ రెడ్డి కి అన్ని మండలాల పరిధిలోని పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తల్లు, అభిమానులు దీవెనలు, శుభాకాంక్షలు అందచేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే 7లో

సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
23 మంగళవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# పున్నమినాటి వెన్నెలలో వైభవంగా శ్రీ సీతారామ పరిణయం

**సుగంధ పరిమళాల మధ్య కమనీయంగా సాగిన కళ్యాణ ఘట్టం**
**వేల సంఖ్యలో భక్తులు సీతారామ కళ్యాణానికి హాజరు**
**భక్తులకు అన్ని వసతులు కల్పించిన టిటిడి అధికారులు:-**
**రామనామ కీర్తనలతో మార్మోగిన కళ్యాణ వేదిక:-**
**పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు వ్యవస్థ**



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: పున్నమినాటి వెన్నెల్లో అత్యంత ప్రకాశవంతంగా చల్లటి పిల్లగాలుల మధ్య ప్రత్యక్షంగా చంద్రబింబము తిలకిస్తుండగా చిలుక పచ్చటి మామిడి తోరణాల, అరటి పిలకల, సుగంధ పరిమళమైన సన్నజాజి పుష్పపు సువాసనల నడుమ శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహొత్సవ ప్రక్రియ భక్తి పారవస్యంగా వేద మంత్ర సుస్వరాల మంగళ వాయిద్య నాద స్వరాల నడుమ వేలాదిమంది భక్తులు వేయి కనులతో తిలకిస్తూ ఉండగా అత్యంత కమనీయంగా టీటీడీ పాలకుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఇంతకుముందు సీతారామ కళ్యాణోత్సవ నిమిత్తం టీటీడీ ఈవో ధర్మారెడ్డి దంపతులు రామచంద్ర స్వామికి లాంచనప్రాయంగా ముత్యాల ఆభరణాలు సమర్పించడం జరిగింది. ముందుగా కల్యాణవేదికను టీటీడీ పరిపాలకులు మామిడి తోరణాలతో,అరటి పిలకలతో, రకరకాలైన పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించడం జరిగింది. సీతారామ కళ్యాణోత్సవాన్ని 4లో




**ప్రచారంలో జోరు చూపుతున్న బాబాయ్, అబ్బాయిలు - బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**
**భారీగా చేరికలు - పార్లమెంట్, అసెంబ్లీలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు**
**జమ్మలమడుగులో బిజెపి, పార్లమెంటులో టిడిపి జెండా ఎగరడం ఖాయం అంటున్న కూటమి నాయకులు**

**అనుభవానికి తోడు ప్రతిభ తోడవుతే ఎలాంటి ఫలితాలు వస్తాయో అందరికీ తెలిసిన విషయమే. అలాంటి పరిస్థితి ప్రస్తుతం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో నెలకొని ఉంది. ఇక్కడ బిజెపి తరపున కూటమి అభ్యర్థిగా అనుభవజ్ఞుడు పోటీ చేస్తుంటే, కడప పార్లమెంటులో టిడిపి తరపున కూటమి అభ్యర్థిగా ప్రతిభావంతుడు, యువరక్తంతో కూడిన అభ్యర్థి పోటీ చేస్తుండడంతో వీరిద్దరి కలయిక సూపర్ హిట్ సినిమాను తలపిస్తుంది. ఇంతకీ ఆ బాబాయి అబ్బాయిలు ఎవరు అనుకుంటున్నారా అదేనండి మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, ఆయన అన్న కుమారుడు భూపేష్ రెడ్డి. జమ్మలమడుగు నియోజకవర్గంలో పాటు కడప జిల్లా పార్లమెంటు వ్యాప్తంగా ఇప్పుడు ఇదే హాట్ టాఫిక్.**

కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఒకరు మాజీ మంత్రి, మరొకరు అత్యంత ప్రతిభగల యువ నాయకులు. వీరిద్దరూ ఒకే కుటుంబ వ్యక్తులు. అలాగే ఒకే కుటుంబం నుండి పోటీ చేస్తున్నారు. మరి వీరిద్దరూ కలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రస్తుతం కడప పార్లమెంటు పరిధిలోని జమ్మలమడుగు నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఆదినారాయణ రెడ్డి బిజెపి తరపున జమ్మలమడుగు అసెంబ్లీకి పోటీ చేస్తూ తన అన్న కుమారుడు భూపేష్ రెడ్డి పార్లమెంటుకు పోటీ చేస్తుండటంతో పక్కా వ్యూహాలతో ముందుకు వెళున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో వీరి కుటుంబానికి అత్యంత రాజకీయ అనుభవం ఉండడంతో ప్రస్తుతం జమ్మలమడుగులో వైసీపీకి దీటుగా కూటమి అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తూ, భారీగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. బిజెపి టిడిపి తరఫున తమకు ప్రియమైన నాయకులే పోటీ చేస్తున్నాడంతో చాలామంది మండల స్థాయి నాయకులు వీరి నాయకత్వంలో పనిచేసేందుకు ఉత్సాహం చూపుతూ కూటమిలో చేరిపోతున్నారు. ప్రస్తుతం ఒకవైపు బిజెపి తరపున ఆదినారాయణ రెడ్డి తన జోరు చూపిస్తుంటే, కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం తప్పనిసరిగా ముక్కోనపు పోరులో కడప పార్లమెంటుతోపాటు, జమ్మలమడుగు అసెంబ్లీని కూడా చేజెక్కించుకునేందుకు బాబాయ్ అబ్బాయిలు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. 4లో

# జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి

## నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ నవ్యాంధ్ర ప్రదేశ్‌కు రాజధాని లేకుండ చేసిన జగన్‌కు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 38వవార్డు దొరసానిపల్లె రోడ్డు, గోపిరైస్ మిల్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి పాలనలో దాదాపు 50 శాతం వరకు అమరావతిలో రాజధాని పనులు జరిగితే దానిని వైసీపీ ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో అటకెక్కించిందని విమర్శించారు. కావున రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు ఇట్టే సునీల్ కుమార్ చౌడం రవీంద్రబాబు మోతుకూరి వెంకటసుబ్బయ్య గంజికుంట ఆంజనేయులు పల్లా శేషయ్య గంజికుంట నాగరాజు చౌడం నాగరాజు చౌడం లక్షుమయ్య గుద్దేటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రాముడు ఫుల్ జోష్...

- ఒక్క అవకాశం ఇవ్వండి...
- అసెంబ్లీలో రాయచోటి బాణి వినిపిస్తా
- తాను గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇస్తా
- వెల్లివిరుస్తున్న ప్రజాభిమానం
- ఊరు, వాడవాడలా ఆత్మీయ స్వాగతాలు



7 లో

## శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థుల హవా



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం వెలువరించిన 10వ తరగతి-2024 పరీక్ష ఫలితాలలో మదన పల్లి పట్టణం,స్థానిక ప్రశాంత్ నగర్ నందు గల శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమి పాఠశాల విద్యార్థులు తమ హవా కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఢిల్లీ రెడ్డి మాట్లాడుతూ పరీక్షకు హాజరైన విద్యార్థులలో 46 మంది విద్యార్థులు 500లకుపైగా మార్కులు సాధించారని,ప్రతి ముగ్గురిలో ఇద్దరికీ 500లపైగా మార్కులుతోపాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ముఖ్యంగా టి.భాషిత యాదవ్ (592),ఎం.ఆఫ్నన్ బేగ్ మరియు జి.నందిని (590) సాధించి పాఠశాల పేరుప్రతిష్టలను పెంచడం గర్వంగా ఉందన్నారు. మా పాఠశాల ప్రతి ఏడాది ఉత్తమ ఫలితాలకు చిరునామాగా మారిందన్నారు. ఇంతటి అద్వితీయ ఫలితాలు అందించిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

## టాప్ ర్యాంక్ సాధించిన గురుకుల్ పాఠశాల విద్యార్థి



కెవిపల్లి మేజర్ న్యూస్ సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం గ్యారంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థి ఎస్ రూపేష్ టాప్ ర్యాంక్ సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాష తెలిపారు. 600 గాను 490 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో ఉండగా ఇదే పాఠశాలకు చెందిన వినోద్ 582 మార్కులుతో ద్వితీయ స్థానంలో నిలిచారని ఈ మండలంలో 135 పాఠశాలలు ఉన్నాయని 492 మంది పరీక్షలు హాజరై పరీక్ష రాయగా 455మంది ఉత్తీర్ణత సాధించామని రెడ్డి భాష తెలిపారు.

## మండల టాపర్ శారదా స్కూల్ విద్యార్థిని నాగలక్ష్మి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 22: ములకలచెరువు మండలంలో టెన్త్ పరీక్షల్లో శారదా స్కూల్ విద్యార్థిని నాగలక్ష్మి 583/600 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది సోమవారం వెలువడిన టెన్త్ పరీక్షా ఫలితాలలో 100శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మరియు ఆదర్శ పాఠశాలలో లిఖిత్ నాయక్ 566, పి హఫీజ్ 566, ఖాదర్బాషా 564, హర్షవర్ధన్ 563 మొదటి రెండు స్థానాలు, కస్తూరిబా బాలికల పాఠశాలలో స్ఫూర్తి 533,గురుకుల పాఠశాలలో స్పందన 555, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోంపల్లి సోఫియా574, బురకాయలకోట ఎన్. హేమంత్ కుమార్ రెడ్డి 582,చౌడ సముద్రం భువనేశ్వర్ రెడ్డి 573, ములకలచెరువు లక్ష్మి 543,దేవుళచెరువు పి మనోహర్ 553, ఎస్ పి వి బి పాఠశాల కృష్ణ కార్తీక్ 577 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎన్. వెంకటరమణ తెలిపారు.

## అత్యుత్తమ ఫలితాలు పద్మావతి పాఠశాల సొంతం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం లోని పద్మావతి పాఠశాల నేడు సంచలనాలకు మారు పేరుగా నిలిచింది చిట్వేల్ టౌన్లో మొదటి స్థానాన్ని ఆక్రమించడంతోపాటు మండల వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలవడం ఎస్ పి ఎస్ సొంతం సి సంజన సౌమ్య అనే విద్యార్థి ఐదు 600/ 586 సాధించి పాఠశాల గౌరవాన్ని మండలంలో పెంపొందించింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్, డైరెక్టర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు నూటికి నూరు పర్సెంట్ ఫలితాలు సాధించడం అలాగే విద్యార్థులు అందరూ కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావడం అక్కడ పనిచేసే సిబ్బంది ఉపాధ్యాయుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ ఇద్దరు కూడా పాఠశాలలోనే ఉంటూ అనునిత్యం పర్యవేక్షించడంతో ఉత్తీర్ణతశాతం స్థాయిలో ఉందని విద్యార్థుల తల్లి దండ్రులు తెలియజేశారు పాఠశాల కరస్పాండెంట్ ఉన్నత విద్యను అభ్యసించి విదేశాలలో అత్యుత్తమ విద్యాలయాలలో విద్యను బోధిస్తూ సొంత ప్రాంతంలో మంచి విలువలతో కూడిన విద్యను అందించాలని సంకల్పించి చిట్వేలిలో పద్మావతి పాఠశాల నెలకొల్పడం జరిగిందని ఆయన తెలియజేశారు

## 590 మార్కులతో మండల టాపర్గా జడ్పి బాలికల ఉన్నత పాఠశాల

### అభినందించిన విద్యాశాఖాధికారి నాగేశ్వర నాయక్



ముద్దనూరు మేజర్ న్యూస్ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల టాపర్ గా 590 మార్కులతో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అజిత విజయం సాధించారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి నాగేశ్వర నాయక్ ఆ విద్యార్థిని సాలువ కప్పి సత్కరించారు, ఈ సందర్భంగా ఆ విద్యార్థిని మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల టాపర్గా రావడానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు , అమ్మ నాన్నలకు ఎంతో రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రవిశంకర్ పాల్గొన్నారు.

## బాలికలదే హవా



పెద్దమండ్యం,మేజర్ న్యూస్, ఏప్రిల్ 22: పెద్దమండ్యం మండలంలో పదో తరగతి పరీక్షల్లో బాలికలే ముందంజ సోమవారం వెలుబడిన పరీక్ష ఫలితాలలో, మండలంలో మొత్తం 398 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా ఇందులో 367 మంది ఉత్తీర్ణత సాధించారు, మండలంలో కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం రేణుక 567 మార్కులు మొదటి స్థానం లోనూ, సల్మా 564 మార్కులు, హై స్కూల్ కలిచెర్ల, ఎం మల్లికార్జున జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ పెద్దమండెం 564 లో రెండో స్థానంలోనూ , వంశీకృష్ణ జడ్పీ హైస్కూల్ కలిచెర్ల , 563 మార్కులు మూడో స్థానంలోనూ ర్యాంకులు సాధించారు, ఎల్లం వారి పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 33 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, కలిచెర్ల తెలుగు 125 మంది విద్యార్థులు 120 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు, పెద్దమండెం 56 మంది విద్యార్థులకు 47 మంది ,వెలిగల్లు 24 మంది 22 మంది, ఏపీ మోడల్ స్కూల్ లో 92 మంది కానీ 86 మంది ,కస్తూర్బా గురుకుల పాఠశాల సిద్దవరం 38 మంది గాను 37 మంది ఉత్తీర్ణత సాధించారు అని ఎంఈఓ మనోహర్ తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత





రామసముద్రం మేజర్ న్యూస్ రామసముద్రం మండలంలో పది ఫలి తాల్లో కూడా బాలికలే పైచేయి సాధిం చారు. కస్తూరిబా గాంధి పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాదించారు. ఇక్కడ 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ పాసైనారు.ఆదర్శ పాఠశాలలో 89 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా 87 మంది పాసై 98 శాతం సాదించారు, అరికెల పాఠశాలలో31 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా 29 మంది పాసై 94 శాతం సాదించారు. మట్లవారిపల్లి పాఠశాల 89 శాతం సాదించారు. చెంబకూరు పాఠశాలలో 138 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 116 మంది పాసై 84 శాతం సాదించారు. కెసి పల్లె పాఠశాలలో అరికల పాఠశాలలో 81 శాతం ఫలితాలు సాదించారు. వీరిలో ఆదర్శ పాఠశాలలో చెందిన 579 మార్కులు సాదించింది. చెంబకూరు విద్యార్థిని త్రిష 571 మార్కులు సాదించింది.వ

## అత్యుత్తమ ఫలితాలతో బాలాజీ హై స్కూల్ విద్యార్థులు





జమ్మలమడుగు మేజర్ న్యూస్ బాలాజీ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించారని ఆ హైస్కూల్ డైరెక్టర్ రవీంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బాలాజీ హైస్కూల్ నందు ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ప్రతి ఏడాది తమ స్కూలు ముందు వరుసలో ఉందన్నారు. 2023- 24 విద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను బి.అమృత 590 మార్కులతో అద్భుత ప్రదర్శన కనపరిచిందన్నారు. 587 మార్కులతో జ్యోతి స్వరూప, 585 మార్కులతో ఎస్ఎండి మాలిక్, 581 మార్కులతో తేజస్, 575 మార్కులతో కె పూజిత లు ఉన్నారన్నారు. మొత్తం 134 మంది పరీక్ష రాయగా 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. 67 మందికి 500 పైన మార్కులు వచ్చాయన్నారు. పరీక్ష రాసిన ప్రతి ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు వచ్చాయన్నారు. అమృత, జ్యోతి స్వరూప, పూజిత ముగ్గురు అమ్మాయిలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారని వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు అన్నారు. తెలుగు,హిందీ, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులలో నూటికి నూరు మార్కులు వచ్చాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## పదిలో అద్భుతమైన ఫలితాలు




వేంపల్లె మేజర్ న్యూస్: 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదోతరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. సోమవారం ఆ పాఠశాల నందు కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదోతరగతి పరీక్షల్లో తమ పాఠశాల కు చెందిన 114 మంది విద్యార్థులు హాజరయ్యారని, వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. 580 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 86 మంది విద్యార్థులు సాధించారన్నారు. కల్లూరు మనోజ్ఞ 588, జన్విత 585, తనుశ్రీ 584, భవిత 584 మార్కులతో తమ ప్రతిభను చూపారన్నారు. కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానం



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు మండలం చిత్తూరు రోడ్డులోని ఎంజెపిఎం బాలికల గురుకుల పాఠశాలకు చెందిన భార్గవి 592 మార్కులతో ప్రథమ స్థానం రాగప్రియ 5 82 మార్కులతో ద్వితీయ స్థానం మండల స్థాయిలో సాధించినట్లు ఎంఈఓ పద్మావతి తెలిపారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 10 పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో భాగంగా పీలేరులోని 31 పాఠశాలలో 1469 విద్యార్థులు పరీక్షకు హాజ రవగా 94శాతం సాధించినట్లు పద్మావతి తెలిపారు.

## శ్రీ చక్ర హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



రాజంపేట మేజర్ న్యూస్ : సోమవారం విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లో శ్రీ చక్ర హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాజంపేట కాక తీయ వారి శ్రీ చక్ర హైస్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థులు జి సంధ్య 569 మార్కులు సాధించింది. జి అనురాధ 558 మార్కులు డి స్వామినాథ్ 556 మార్కులతో రాజంపేట పట్టణంలో ఉత్తమ స్కూల్గా నిలిచింది. ఈ విజ యాన్ని అందించిన విద్యార్థులకు అధ్యాపకులకు విద్యార్థులు తల్లిదండ్రులకు కరస్పాండెంట్ పోలా వెంకట రమణారెడ్డి డైరెక్టర్ శ్రీ పోలా వైభవ్‌రెడ్డి అభినందనలు తెలియజేసి విద్యార్థులను సన్మానించారు.

## మండల టాపర్గా చంద్రకళ



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్గా ఎం చంద్రకళ నిలిచారు. తిప్పిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని దర్బార్ పేటకు చెందిన చంద్రకళ గంగనపల్లె ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. చదువులో ఎప్పుడూ ముందుదే ఆమె పదవ తరగతిలో 573 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సావిత్రి దేవి తెలిపారు. ఈ పరీక్షలలో గంగనపల్లి ఉన్నత పాఠశాల 98.3శాతం, ఎగు వ పల్లె 87.3శాతం, వెల్లటూరు 100శాతం, పెండ్లిమరి కస్తూరిబా స్కూల్ 100శాతం, ఇసుకపల్లి 94.7శాతం, చౌటపల్లి 89శాతం, జి సి, పల్లె 94.7శాతం, నంది మండలం 100శాతం ఫలితాలను సాధించాయి.

## బి. కొత్తకోట మండలంలో 76 శాతం ఉత్తీర్ణత



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రెడ్డి శేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 538 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 408 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. బి. కొత్తకోట బాలుర జడ్పీ హైస్కూల్ లో 70 శాతం, బాలికల జడ్పీ హైస్కూల్లో 92 శాతం, ఉర్దూ జడ్పీ హైస్కూల్లో 80శాతం, బడికాయలపల్లిలో 67శాతం, బీరంగిలో 84శాతం, గట్టులో 58 శాతం, గోల్లపల్లిలో 77శాతం, మోడల్ స్కూల్లో 73 శాతం, గురుకుల విద్యాలయంలో 89శాతం, కేజీబీవీలో 63 శాతం, ఉత్తీర్ణత సాధిం చినట్లు ఆయన తెలిపారు. బి. కొత్తకోట బాలికల జడ్పీ హైస్కూల్ కు చెందిన ఎస్. తమన్నా 594 మార్కులు, సాధించి మండల టాపర్ గా నిలిచారు. బాలికల జడ్పీ హైస్కూల్ కు చెందిన దీప్తి 565, గోల్లపల్లి జడ్పీ హైస్కూల్ చెందిన పి. నరేంద్ర 567 మార్కులు, సాధించి ప్రతిభ చాటారు. పదవ తర గతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ రెడ్డిశేఖర్ అభినందించారు.

## ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 22: తంబళ్లపల్లె నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికలకు గాను సోమవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర విలేకరు లకు తెలిపారు. తంబళ్లపల్లె అసెంబ్లీ కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిటిఎం మండలం బూర్ల పల్లెకు చెందిన ఎం ఎం చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన భానుచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఒక సెట్టు నామినేషన్‌తో పాటు మరో సెట్ స్వతంత్ర అభ్యర్థిగా నామి నేషన్లు దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి తరఫున బి కొత్తకోటకు చెందిన ఖలీల్ అహ్మద్ ఓ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ములకలచెరువు మండలం, కదిరినాదుని కోట గుండాలవారి పల్లికి చెందిన గుండ్ల కృష్ణప్ప స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం ప్రారంభమైంది

### - ఏపిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఉభయ తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం ప్రారంభమైందని ఏపిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలు అన్నారు. 10 సంవత్సరాల అరణ్య వాసం ముగిసి ఇటీవలనే తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నట్లు చెప్పారు. 5 గ్యారెంటీ పథకాలతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. 9 గ్యారెంటీ పథకాలతో ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాబోతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వ్యవసాయ రుణా లు మాఫీ చేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబంలో ఒక మహిళ బ్యాంక్ అకౌంట్లో ప్రతినెల 8333 రూపాయలు వేయడం జరుగుతుందని తెలిపారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను సరఫరా చేస్తామని చెప్పారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. వృద్ధులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజానీకం ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి

### రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లాబకష్

రాయచోటి,మేజర్ న్యూస్: ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి ఉద్భవించిన మత తత్వ పార్టీ బిజెపిలో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ, తొత్తుగా మారిన వైకాపాకు ఓటుతో బుద్ధి చెప్పడానికి నేడు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ అన్నారు.కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బండ్లపెంట పూల తోట మాదిగ పల్లె లో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణం లో ఏ వీధి చూసిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన ఉందని ఆయన చెప్పారు. బిజెపి దత్తపుత్రులు జగన్, బాబు పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యే రోజులు దగ్గర పడ్డాయని, అన్నమయ్య జిల్లాల్లోని ఎంపీ తో పాటు అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వైకాపా సెక్రెటరీగా తురక శ్రీనివాసులు రెడ్డి

పుల్లంపేట, మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలానికి చెందిన తురక శ్రీనివాసులు రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా తురక శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందని, 2024 ఎన్నికల్లో తప్పనిసరిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, గ్రామ గ్రామాన జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి జగనన్న అవసరం ఎంత ఉందో తెలియజేస్తూ మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై జగనన్న కూర్చోబెట్టేం దుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. వైసీపీ పెద్దలకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన బలిజ సంఘం నాయకులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సోమవారం బలిజ సంఘ నాయకులు గూదూరు ప్రసాద్, అంకాలమ్మ గుడి చైర్మన్ ప్రసాద్, బ్యాటరీ ప్రసాద్, డోజర్ బాబయ్య ల చొరవతో టీడీపీ నుంచి వైకాపా లోకి చేరిన నరేష్ అతని అనుచ రులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన నరేష్ మరియు అతని అను చరులను పార్టీ కోసం వచ్చే ఎన్నికల్లో మీ వార్డ్ లలో మెజారిటీ తెచ్చేందుకు కృషి చేయండి ప్రభుత్వం వచ్చిన వెంటనే తగిన న్యాయం జరిగేలా చూస్తా అని ఎంపీ వారికి సూచించారు. మా మీద మీరు పెట్టిన నమ్మ కాన్ని ఒమ్ము చేయకుండా కష్ట పడి పనిచేసి మెజారిటీ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని అవినాష్ రెడ్డికి వారు హామీ ఇచ్చారు.

## హస్తం గుర్తుకు ఓటు వేయాలి



వేంపల్లె మేజర్ న్యూస్: సార్వ త్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి శివ ప్రకాష్, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి కోరారు. సోమ వారం వేంపల్లెలోని కాపు వీధి, హరిజన వాడ, క్రిష్టియన్ కాలనీలో పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి శివ ప్రకాష్ రెడ్డిలు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కడప ఎంపిగా షర్మిలా రెడ్డిని, పులివెందుల అసెంబ్లీ స్థానానికి ధృవ కుమార్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి పథకా లను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వస్తే రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంతో పాటు ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ 500 కే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి కాంగ్రెస్ పట్ల మంచి స్పందన ఉన్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్ పాల్గొన్నారు.

## మల్లెల పవన్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : 164 మదనపల్లె అసెంబ్లీ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. సోమ వారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్.ఓకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత సుదీర్ఘమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం ఆనందంగా ఉంద న్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనకు, బిజెపి దాని అనుబంధ పార్టీల పాలనకు ప్రజలు తేడా గమనించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశ సమగ్రతను కాపాడగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.ఇక తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, నియోజక వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాజంపేట గడ్డపై ప్రేమ ఉంటే వైసీపీకి ఓటు వేయరు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేటలో పుట్టి ఈ గడ్డమీద ప్రేమ ఉన్నవారు ఎవరైనా సరే ఈ ప్రాంతానికి అన్యాయం చేసిన వైసీపీకి ఓటు వేయరని పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేటలోని కళాంజలి గార్డెన్స్‌లో కొందూరు రామరాజు ఆత్మీయ కలయిక రాజకీయ సభా కార్యక్రమం నిర్వహించారు. కొందూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి ఎన్నికల ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాజంపేటకు తీవ్ర అన్యాయం చేసిన వైసీపీ నాయకులకు ఈ గడ్డమీద పుట్టిన ఈ గడ్డమీద ప్రేమ ఉన్నవారు ఎవరు కూడా రాబోయే ఎన్నికల్లో ఓటు వేయ రని అన్నారు. ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన వారికి ఓటు ద్వారానే తమ నిరసన తెలపాలని వారు అన్నారు. గత పది సంవత్సరాల నుంచి రాజంపేటకు పట్టిన దౌర్భాగ్యం ఎంపీ మిథున్ రెడ్డి మరొకసారి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి కుమారుడు నిఖిలేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసీ సుబ్రహ్మణ్యం రాజంపేటలోని అన్ని పార్టీల నాయకులు ప్రముఖులు పెద్ద ఎత్తున రామరాజు అభిమానులు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పులివెందులలో నాలుగు నామినేషన్ దాఖలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: రాష్ట్ర అసెంబ్లీకి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. పులి వెందుల అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 17 నుండి నామినేషన్లను దాఖలు చేయవచ్చు అని పేర్కొంది. అందులో భాగంగా పులివెందులలో సోమ వారం నలుగురు అభ్యర్థులు నామి నేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికా రికి సమర్పించారు. పులివెందుల వైకాపా అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తరపున పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ తరపున డి రవిశంకర్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరపున జి రామేశ్వర్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ వారి తరపున బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి తమ నామేశ్వరి పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్‌కు సమర్పించారు.

## ఎంపీ అభ్యర్థి స్థానానికి నామినేషన్ దాఖలు



వేంపల్లె మేజర్ న్యూస్: కడప పార్లమెంటు అభ్యర్థి స్థానానికి వేం పల్లె పట్టణానికి చెందిన రాచినేని వేణు గోపాల్ సోమవారం నామినేషన్ దాఖ లు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కు సమయం సమీపిస్తున్న నైపధ్యంలో నామి నేషన్ల పర్వం ఊపందుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా కాంగ్రెస్ పార్టీ తరుపున కడప ఎంపీ స్థానం నుంచి రాచినేని వేణు గోపాల్ పోటీ చేయనున్నారు. ఆర్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేద్దాం - చమర్తి



రాజంపేట మేజర్ న్యూస్ : క్షత్రియులంతా ఏకమై ఎన్డీఏ కూట మి అభ్యర్థులను గెలిపించుకునేం దుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు పిలుపునిచ్చారు. బి వి ఎన్, శాస్త్రి ఇంటర్నేషనల్ పాఠశాలల అధినేత కొండూరు శరత్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో తన తండ్రి కొండూరు రామరాజు జ్ఞాపకార్థం సోమవారం కళాం జలి గార్డెన్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి పలువురు క్షత్రియ నాయకులతోపాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైసీపీ పాలకుల చేత రాజంపేట దగా పడిం దని ఆరోపించారు. ఓటమి అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యంలను గెలిపించుకొని రాజంపేట నియోజకవర్గంలో పాటు పార్లమెంటు స్థాయిలో అభివృద్ధికి బాటలు వేసేందుకు కృషి చేయాల్సిందిగా తెలిపారు. అనంతరం సుగవాసి బాలసుబ్రమణ్యం, జగన్మోహన్ రాజులను శరత్ కుమార్ రాజు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు, పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన పార్టీ పార్లమెంటు సమ న్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు పోలి సుబ్బారెడ్డి, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయాన్ని మూసివేసే ప్రసక్తే లేదు

### వైయస్ వివేక హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురి చేసిన భయపడే ప్రసక్తే లేదు. వైకాపా సిద్ధం సభలకు ప్రజలను భయ భ్రాంతు లను చేసి పిలిపించుకుంటున్నారని మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అన్నారు. సోమవారం స్థానిక భాకరాపురం లోని జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 25వ తేదీన పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని నిర్ణయించుకున్నానని కానీ అదే రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నామినేషన్ వేస్తున్నారని. నేను 24వ తేదీ నామినేషన్ దాఖ లు ఆయన తెలిపారు. 24వ తేదీన జై భీమ్ భారత్ పార్టీ తరపున నామినేషన్ వేస్తున్నానని ప్రజలందరూ తరలివచ్చి మద్దతు పలకాలన్నారు. ప్రతి ఇంటికి వచ్చి ఓటు అడుగుతానని ప్రతి ఒక్కరు సహకరించి గెలిపించాలన్నారు. జై భీమ్‌పార్టీ కార్యాలయాన్ని మూసివేయాలని అధికారుల నుంచి ఒత్తిడి వస్తుం దని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యాలయాన్ని మూసివేసే ప్రసక్తి లేదన్నారు. జగన్ ఇంటి దగ్గర పార్టీ కార్యాలయం పెట్టడం వల్ల ఆ పార్టీ నాయకులకు ఎందుకు అంత భయం అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

# పున్నమినాటి వెన్నెలలో వైభవంగా శ్రీ సీతారామ పరిణయం

మొదటి పేజీ తరువాయి









వేలాది మంది భక్తులు అన్ని సౌకర్యాలతో ఆనందభరితంగా తిలకించేందుకు టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలయ అర్చకులు కల్యాణోత్సవానికి శ్రీ సీతారామ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో, వివిధ రకాల కనక భూషణ పుష్పమాలికలతో అత్యంత శోభాయమానంగా అలంకరించి పల్లకిపై ఆసీనులను గావించి కేరళ వాయిద్యాల, భాజా భజం త్రీల, మంగళ వాయిద్యాలు, చిన్నారుల కోలాటాల నడుమ గ్రామోత్సవం నిర్వ హిస్తూ కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసిన కళ్యాణ వేదిక వద్ద వరకు తీసుకు వెళ్లారు. సాయంత్రం 5:30 నుంచి 6:00 గంటల నడుమ శ్రీ సీతారామ కాంత కోరికలు నిర్వహించారు. పరిణయ ఘట్టం సమీపిస్తూ ఉండడంతో వేద పండి తులు పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనుని ఆరాధన స్థల స్వస్తి పుణ్యా వాచనం, నూతన యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం, కంకణ ధారణపూజ, స్వామిఅమ్మవార్ల వంశవృక్ష ప్రకరణము, కన్యాదానము, మహా సంకల్పము, ప్రవర, చూర్ణిక, మహా మాంగల్య ధారణ, మహా కలశ పూజ కళ్యాణ ఘట్టంలోని అత్యంత ప్రధానమైన మిళితమైన జిలకర బెల్లం చూర్ణంతో లగ్నఘట్టం తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండడంతో వేలాదిమంది భక్తుల సమక్షంలో, చంద్రబింబము తిలకిస్తూ ఉండగా అత్యంతమైన భక్తి పారవశ్యంలో వేదమంత్రాలతో పండితులు పరమ పునీతమైన శ్రీరాముని కరముల స్పర్శతో లోకమాత అయోనిజ (సీతాదేవి) మెడలో మంగళ్య ధారణ గావించారు. సీతారామ కళ్యాణం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి సీతారామ కల్యాణోత్సవాన్ని తనివి తీరా తిలకించి మంత్రముగ్ధులయ్యారు.

**స్వామి వారి లడ్డు ప్రసాదం భక్తులకు వితరణ:-**

సీతారామ కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో స్వామివారి లడ్డు ప్రసాదము, ముత్యాల తలంబ్రాలు, కంకణము ప్యాకెట్ రూపంలో అందించారు. అదేవిధంగా అల్పాహార ప్రసాదము, ఎండ వేడిమికి తట్టుకునేందుకు మజ్జిగ, మంచినీరు అందించడం జరిగింది. పోయినప్పటికీ శ్రీ కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన సీతారామ కళ్యాణోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించి వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి విజయవంతం చేశారని చెప్పాలి. అలాగే టీటీడీ అధికారులు జిల్లా పోలీసు అధికారులతో సమన్వయం పొంది ఎక్కడ కూడా రాజీ పడకుండా ట్రాఫిక్కుకు ఎటువంటి అంతరాయం లేకుండా వాహన నిలుపుదల ప్రవేశాలు ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.

## అన్ని వర్గాల ప్రజలకు భద్రత, అభివృద్ధి

### టీడీపీ అభ్యర్థి వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు భద్రత, అభివృద్ధి సాధ్య మని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక భారత్ కళ్యాణ మండపంలో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో పాల్గొ న్న తెలుగు దేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముస్లింలకు ఆగిన పథకాలు కొనసాగా లంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తేనే ముస్లింలకు భద్రత, అభివృద్ధి సాధ్య మన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా ముస్లింలకు పెద్దపీట వేసిందని వైసిపి అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫా దుల్హన్ పథకాలను రద్దు చేయడమే కాకుండా ముఖ్యమంత్రి సొంత జిల్లోలో ఉండే మైనార్టీ మంత్రి ఉన్న కూడా హజ్ హౌస్ నిర్వీన్యం అయ్యిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అన్ని పున: ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ గత 2014లో బిజెపితో పొత్తు వున్నా టిడిపి ముస్లిం మైనారిటీల హక్కులకు భంగం కలిగేలా ఎన్నడూ ప్రవర్తించ లేదని గుర్తు చేశారు. మైనారిటీల సంక్షే మాన్ని సంక్షోభం లోకి నెట్టిన జగన్ ను ప్రజలు తిరస్కరించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, బేపారి బషీర్ అహ్మమ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు బేపారి జాకిర్ అహ్మద్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మున్నా, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, మునీర్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు యస్ యం బాషా, బేపారి గౌస్, బేపారి దాదాపీర్, మడురూ మాబూసాహెబ్, బేపారి ఆరిఫ్, జనసేన జిలాన్, అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

## అటు కమలం జోరు.. ఇటు సైకిల్ హోరు..

మొదటి పేజీ తరువాయి





రోజు రోజుకి కూటమి అభ్యర్థులకు పరిస్థితుల అనుకూలంగా మారుతుండడంతో అనేకమంది ఇతర పార్టీల నాయకులు కూడా వీరి ఆధ్వర్యంలో పనిచేసేందుకు మొగ్గు చూపుతూ కండువాలు మార్చేసుకుంటున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ఈ కుటుంబం నుండి ఒకేసారి ఒకరు ఎంపీగా మరొకరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండడంతో ఎలాగైనా తమ సత్తా చూపేందుకు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసి ముందుకెళ్తున్నారు.

**ఆదినారాయణ రెడ్డి వ్యూహాలు, అనుభవం అనుకూల అంశాలు**

మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి తన సుదీర్ఘ రాజకీయ అనుభవం ను ఈ ఎన్నికల్లో ఉపయోగిస్తూ, ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తున్నారు. జమ్మలమడుగు నుండి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉండడంతో తనకు అనేక సంవత్సరాలుగా పట్టున్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే గతంలో తమకు అనుకూలంగా ఉన్న నాయకులు ఇతర పార్టీలో ఉన్న వ్యక్తులను కూడా మద్దతు తెలిపేలా మంతనాలు జరుపుతూ జమ్మలమడుగులో కమలం వికసించేలా నిరంతరం దిశా నిర్దేశం చేస్తున్నారు. అలాగే తన అన్న కుమారుడు భూపేష్ రెడ్డి కడప ఎంపీగా పోటీ చేస్తుండడంతో సైకిల్ కమలం గుర్తుల కాంబినేషన్ లో ప్రచారాన్ని కొనసాగిస్తూ గెలుపుకు బాటలు వేసుకుంటున్నారు.

**ప్రచారంలో భూపేష్ రెడ్డి జోరు**

కడప ఎంపీ అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డి ప్రచారంలో తన జోరు కొనసాగిస్తున్నారు. గతంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జిగా ఉండడం, ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుని జమ్మలమడుగు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరిగి బలమైన నాయకుడిగా ఎదగడంతో ప్రస్తుతం పార్లమెంట్ బరిలో ఆయనకు జమ్మలమడుగులో అనుకూల అంశాలు ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు బాబాయ్ ఆదినారాయణ రెడ్డి తో పాటు, తండ్రి నారాయణరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు, టిడిపి శ్రేణులు, బిజెపి జనసేన కార్యకర్తలు నాయకులు సంపూర్ణ మద్దతు అందిస్తుండడంతో జమ్మలమడుగులో భారీ మెజార్టీ సాధించి ముక్కోనపు పోరుల మారిన కడప పార్లమెంటును కైవసం చేసుకునేందుకు భూపేష్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇప్పటికే యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న భూపేష్ రెడ్డికి కుటుంబ సభ్యులతో పాటు, ఇతర పార్టీల నాయకులు కూడా సంపూర్ణ మద్దతు పలికేందుకు భారీగా వలసలు కొనసాగుతుండడంతో కడప పార్లమెంటుతో పాటు, జమ్మలమడుగు అసెంబ్లీలో కూడా చదివిరాళ్ల ఫ్యామిలీ విజయ డంకా మోగించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**జోరుగా కొనసాగుతున్న వలసలు**

బిజెపి, టిడిపి అభ్యర్థులుగా బాబాయ్ అబ్బాయిలు పోటీ చేస్తుండడంతో జమ్మలమడుగు నియోజకవర్గంతో కడప జిల్లా వ్యాప్తంగా వలసలు జోరు అందుకున్నాయి. ముఖ్యంగా జమ్మలమడుగు ప్రాంతం వారి కుటుంబానికి కంచుకోటలా ఉండడంతో రోజురోజుకి వలసలు భారీ ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రతిరోజు వందలాది కుటుంబాలు వైసీపీ పార్టీ నుండి కూటమి పార్టీలవైపు వస్తున్నడంతో పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి నాయకులలో గెలుపు దిమా కనిపిస్తుంది. పోలింగ్ కు కేవలం 20 రోజుల సమయం ఉండడంతో ఈ 20 రోజులలో జమ్మలమడుగు నియోజకవర్గం తో పాటు కడప పార్లమెంట్ పరిధిలో భారీ మార్పులు కనిపించే అవకాశం మేండుగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఈసారి ఎన్నికల్లో బాబాయి అబ్బాయిల జోరు కొనసాగే అవకాశం మెండుగా ఉండటంతో వారి అనుచరులు నాయకులు కార్యకర్తలు ఫుల్ జోష్ పని చేస్తున్నారు

## ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 22: తంబళ్లపల్లె నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికలకు గాను సోమవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర విలేకరు లకు తెలిపారు. తంబళ్లపల్లె అసెంబ్లీ కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిటిఎం మండలం బూర్ల పల్లెకు చెందిన ఎం ఎం చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన భానుచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఒక సెట్టు నామినేషన్‌తో పాటు మరో సెట్ స్వతంత్ర అభ్యర్థిగా నామి నేషన్లు దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి తరఫున బి కొత్తకోటకు చెందిన ఖలీల్ అహ్మద్ ఓసెట్ నామినేషన్ దాఖలు చేశారు. ములకలచెరువు మండలం, కదిరినాదుని కోట గుండాలవారి పల్లికి చెందిన గుండ్ల కృష్ణప్ప స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం ప్రారంభమైంది

### - ఏపిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఉభయ తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం ప్రారంభమైందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలు అన్నారు. 10 సంవత్సరాల అరణ్య వాసం ముగిసి ఇటీవలనే తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నట్లు చెప్పారు. 5 గ్యారెంటీ పథకాలతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. 9 గ్యారెంటీ పథకాలతో ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాబోతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వ్యవసాయ రుణా లు మాఫీ చేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబంలో ఒక మహిళ బ్యాంక్ అకౌంట్లో ప్రతినెల 8333 రూపాయలు వేయడం జరుగుతుందని తెలిపారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను సరఫరా చేస్తామని చెప్పారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. వృద్ధులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజానీకం ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి

### రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లాబకష్

రాయచోటి,మేజర్ న్యూస్: ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి ఉద్భవించిన మత తత్వ పార్టీ బిజెపిలో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ, తొత్తుగా మారిన వైకాపాకు ఓటుతో బుద్ధి చెప్పడానికి నేడు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ అన్నారు.కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బండ్లపెంట పూల తోట మాదిగ పల్లె లో అయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణం లో ఏ వీధి చూసిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన ఉందని ఆయన చెప్పారు. బిజెపి దత్తపుత్రులు జగన్, బాబు పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యే రోజులు దగ్గర పడ్డాయని, అన్నమయ్య జిల్లాల్లోని ఎంపీ తో పాటు అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వైకాపా సెక్రెటరీగా తురక శ్రీనివాసులు రెడ్డి

పుల్లంపేట, మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలానికి చెందిన తురక శ్రీనివాసులు రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా తురక శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందని, 2024 ఎన్నికల్లో తప్పనిసరిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, గ్రామ గ్రామాన జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి జగనన్న అవసరం ఎంత ఉందో తెలియజేస్తూ మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై జగనన్న కూర్చోబెట్టేం దుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. వైసీపీ పెద్దలకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన బలిజ సంఘం నాయకులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డినీ సోమవారం బలిజ సంఘ నాయకులు గూడూరు ప్రసాద్, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, డోజర్ బాబయ్య ల చొరవతో టీడీపీ నుంచి వైకాపా లోకి చేరిన నరేష్ అతని అనుచ రులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన నరేష్ మరియు అతని అను చరులను పార్టీ కోసం వచ్చే ఎన్నికల్లో మీ వార్డ్ లలో మెజారిటీ తెచ్చేందుకు కృషి చేయండి ప్రభుత్వం వచ్చిన వెంటనే తగిన న్యాయం జరిగేలా చూస్తా అని ఎంపీ వారికి సూచించారు. మా మీద మీరు పెట్టిన నమ్మ కాన్ని ఒమ్ము చేయకుండా కష్ట పడి పనిచేసి మెజారిటీ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని అవినాష్ రెడ్డికి వారు హామీ ఇచ్చారు.

## హస్తం గుర్తుకు ఓటు వేయాలి



వేంపల్లె మేజర్ న్యూస్: సార్వ త్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి శివ ప్రకాష్, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి కోరారు. సోమ వారం వేంపల్లెలోని కాపు వీధి, హరిజన వాడ, క్రిష్టియన్ కాలనీలో పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి శివ ప్రకాష్ రెడ్డిలు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కడప ఎంపిగా షర్మిలా రెడ్డిని, పులివెందుల అసెంబ్లీ స్థానానికి ధృవ కుమార్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి పథకా లను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వస్తే రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంతో పాటు ఎపికి ప్రత్యేక హెూదా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ 500 కే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి కాంగ్రెస్ పట్ల మంచి స్పందన ఉన్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్ పాల్గొన్నారు.

## మల్లెల పవన్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : 164 మదనపల్లె అసెంబ్లీ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. సోమ వారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్.ఓకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత సుదీర్ఘమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయడం ఆనందంగా ఉంద న్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనకు, బిజెపి దాని అనుబంధ పార్టీల పాలనకు ప్రజలు తేడా గమనించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశ సమగ్రతను కాపాడగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.ఇక తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, నియోజక వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాజంపేట గడ్డపై ప్రేమ ఉంటే వైసీపీకి ఓటు వేయరు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేటలో పుట్టి ఈ గడ్డమీద ప్రేమ ఉన్నవారు ఎవరైనా సరే ఈ ప్రాంతానికి అన్యాయం చేసిన వైసీపీకి ఓటు వేయరని పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేటలోని కళాంజలి గార్డెన్స్‌లో కొందూరు రామరాజు ఆత్మీయ కలయిక రాజకీయ సభా కార్యక్రమం నిర్వహించారు. కొందూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి ఎన్నికల ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాజంపేటకు తీవ్ర అన్యాయం చేసిన వైసీపీ నాయకులకు ఈ గడ్డమీద పుట్టిన ఈ గడ్డమీద ప్రేమ ఉన్నవారు ఎవరు కూడా రాబోయే ఎన్నికల్లో ఓటు వేయ రని అన్నారు. ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన వారికి ఓటు ద్వారానే తమ నిరసన తెలపాలని వారు అన్నారు. గత పది సంవత్సరాల నుంచి రాజంపేటకు పట్టిన దౌర్భాగ్యం ఎంపీ మిథున్ రెడ్డి మరొకసారి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి కుమారుడు నిఖిలేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసీ సుబ్రహ్మణ్యం రాజంపేటలోని అన్ని పార్టీల నాయకులు ప్రముఖులు పెద్ద ఎత్తున రామరాజు అభిమానులు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పులివెందులలో నాలుగు నామినేషన్ దాఖలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: రాష్ట్ర అసెంబ్లీకి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. పులి వెందుల అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 17 నుండి నామినేషన్లను దాఖలు చేయవచ్చు అని పేర్కొంది. అందులో భాగంగా పులివెందులలో సోమ వారం నలుగురు అభ్యర్థులు నామి నేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికా రికి సమర్పించారు. పులివెందుల వైకాపా అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తరఫున పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ తరఫున డి రవిశంకర్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరఫున జి రామేశ్వర్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ వారి తరఫున బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి తమ నామేశ్వరి పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్‌కు సమర్పించారు.

## ఎంపీ అభ్యర్థి స్థానానికి నామినేషన్ దాఖలు



వేంపల్లె మేజర్ న్యూస్: కడప పార్లమెంటు అభ్యర్థి స్థానానికి వేం పల్లె పట్టణానికి చెందిన రాచినేని వేణు గోపాల్ సోమవారం నామినేషన్ దాఖ లు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కు సమయం సమిపిస్తున్న నైపథ్యంలో నామి నేషన్ల పర్వం ఊపందుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా కాంగ్రెస్ పార్టీ తరుపున కడప ఎంపీ స్థానం నుంచి రాచినేని వేణు గోపాల్ పోటీ చేయనున్నారు. ఆర్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేద్దాం - చమర్తి



రాజంపేట మేజర్ న్యూస్ : క్షత్రియులంతా ఏకమై ఎన్డీఏ కూట మి అభ్యర్థులను గెలిపించుకునేం దుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు పిలుపునిచ్చారు. బి వి ఎన్, శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాలల అధినేత కొండూరు శరత్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో తన తండ్రి కొండూరు రామరాజు జ్ఞాపకార్థం సోమవారం కళాం జలి గార్డెన్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి పలువురు క్షత్రియ నాయకులతోపాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైసీపీ పాలకుల చేత రాజంపేట దగా పడిం దని ఆరోపించారు. ఓటమి అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యంలను గెలిపించుకొని రాజంపేట నియోజకవర్గంలో పాటు పార్లమెంటు స్థాయిలో అభివృద్ధికి బాటలు వేసేందుకు కృషి చేయాల్సిందిగా తెలిపారు. అనంతరం సుగవాసి బాలసుబ్రమణ్యం, జగన్మోహన్ రాజులను శరత్ కుమార్ రాజు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు, పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన పార్టీ పార్లమెంటు సమ న్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు పోలి సుబ్బారెడ్డి, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయాన్ని మూసివేసే ప్రసక్తే లేదు

### వైయస్ వివేక హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురి చేసిన భయపడే ప్రసక్తే లేదు. వైకాపా సిద్ధం సభలకు ప్రజలను భయ భ్రాంతు లను చేసి పిలిపించుకుంటున్నారని మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అన్నారు. సోమవారం స్థానిక భాకరాపురం లోని జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 25వ తేదీన పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని నిర్ణయించుకున్నానని కానీ అదే రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నామినేషన్ వేస్తున్నారని. నేను 24వ తేదీ నామినేషన్ దాఖ లు ఆయన తెలిపారు. 24వ తేదీన జై భీమ్ భారత్ పార్టీ తరఫున నామినేషన్ వేస్తున్నానని ప్రజలందరూ తరలివచ్చి మద్దతు పలకాలన్నారు. ప్రతి ఇంటికి వచ్చి ఓటు అడుగుతానని ప్రతి ఒక్కరు సహకరించి గెలిపించాలన్నారు. జై భీమ్‌పార్టీ కార్యాలయాన్ని మూసివేయాలని అధికారుల నుంచి ఒత్తిడి వస్తుం దని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యాలయాన్ని మూసివేసే ప్రసక్తి లేదన్నారు. జగన్ ఇంటి దగ్గర పార్టీ కార్యాలయం పెట్టడం వల్ల ఆ పార్టీ నాయకులకు ఎందుకు అంత భయం అన్నారు. ప్రజల ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




రాయచోటి, మేజర్‌న్యూస్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం నాడు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యలో ఏ విభాగానికైనా సమ ప్రాధాన్యం ఉందని విద్యార్థులు ఎంచుకున్న విభాగంలో మొదటి సంవత్సరం నుండి చక్కటి ప్రణాళికను పాటించి ప్రాక్టికల్స్ మరియు అకాడమిక్ అంశాలపై పట్టు సాధించి పోటీ పరీక్షలకు సిద్ధపడాలని సూచించారు. ప్రస్తుతం ఈ కళాశాలలో అన్ని విభాగాల యందు అధునాతన ల్యాబ్ సౌకర్యాలను కల్పించామని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అవసరమగు అర్థమెటిక్ రీజనింగ్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పించి అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని తెలియజేశారు . సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు బాసటగా ఉండి ఉద్యోగ ఉపాధి అంశాలలో సహాయ సహకారాలు అందిపుచ్చుకొని కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభను సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటో ప్రధానం



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 2023-24వ సంవత్సరంలో అత్యున్నత ప్రతిభను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చిత్తా, ప్రభావతి, సర్టిఫికెట్స్, మెమొంటోలను ప్రధానం చేశారు. కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాటాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో, ఐఐటి ఫౌండేషన్తో,చక్కటి విద్యను అందిస్తూ, తల్లిదండ్రుల ఆదరాభిమానాలు పొందుతూ ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలతో ముందుకు నడుస్తున్న సెయింట్ ఆంటోనీ అధ్యాపక బృందానికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను మెమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా వైకాపా ఎన్నికల ప్రచారం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక జండామాను వీధిలో మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం కొనసాగింది. వీధిలోని ప్రతి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి వైస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైయస్ మనోహర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం పేద ప్రజల కు ఇచ్చినటువంటి పథకాల కరపత్రాలను ప్రతి కుటుంబానికి అందజేసి ఆ కుటుంబం వైసీపీ ప్రభుత్వంలో పొందినటువంటి లబ్ధి గురించి వైయస్ మనో హర్ రెడ్డి కుటుంబ సభ్యులకు వివరించారు. మళ్లీ వైకాపాకు ఓటు వేస్తే రా ష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తద్వారా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



కురబలకోట,మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సోమవారం మదనపల్లె రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,కర్ణాటక వారి ఆద్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరమన్నారు.రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానమని,ఇదొక నిస్వార్థమైన చర్య,సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలన్నారు..సుమారు 110 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పీ.ఆర్.ఓ - సతీష, చైతన్య ఆడిటర్, డాక్టర్ తులసిరామ్ నాయుడు, డాక్టర్ చెన్నయ్య, డాక్టర్ రమేష్ బాబు, మెడికల్ ఆఫీసర్ యెన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచం రెడ్డి రవీంద్రనాధ్ రెడ్డి నామినేషన్ దాఖలు



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రవీంధ్రనాధ్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కమలాపురంలోని లోని రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి పోమవారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నామి నేషన్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే నిరంతరం ప్రజాసేవకు అంకితమవుతానన్నారు. కమలాపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తనను మూడవసారి ఎమ్మెల్యే గెలిపించే బాధ్యత కమలాపురం ప్రజలదేనన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ కమలాపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు ఇచ్చారని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. జగన్ పాలన ప్రతి పేదవారిని అభివృద్ధి ఫలాలు అందాయని ఇవన్ని కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమం నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గోన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి గాలిచంద్ర నామినేషన్



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం ఇండియా కూటమి అభ్యర్థిగా గాలిచంద్ర సోమవారం సిపిఐ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు. కమలాపురంలోని లోని రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి పోమవారం గాలి చంద్ర నామినేషన్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ఎనోపొరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీదేనని భూటకపు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, తనకు ఒక అవకాశం ఇస్తే కమలాపురం నియోజకవర్గాని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తమ అమ్యూలమైన ఓటును ఇండియా కూటమి అభ్యర్థినైన తనకు ఓటు వేసి గెలిపంచాలని సిపిఐ చంద్ర కోరారు. ప్రస్తుత పార్టీలు దోచుకోవడం, దాచుకోవడానికే సరిపోతుందని చంద్ర విమర్శించారు.

# సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నేతలు యువరాజ్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి అభ్యర్థించారు. సోమవారం మండలంలోని మిట్టపల్లి, కత్తులూరు, తాటిమాకులపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు గెలిపించి, మెజార్టీ అందించాలని కోరారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పాలన అందించడం జరిగిందన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, వైఎస్సార్‌సీపీ యువనేత తుషార్ నాగిరెడ్డి, ఎంపిటిసి కళ్యాణి, సర్పంచ్ పావని, నాయకులు ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, బైయపురెడ్డి, శేఖర్ రెడ్డి, జయరామిరెడ్డి, చిన్నరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఉత్తయ్య, విశ్వనాథ్, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జె బీఎన్ పి అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసరి రవిశంకర్



కడప సిటి మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి జై భారత్ నేషనల్ పార్టీ నేత దాసరి రవిశంకర్ సోమవారం నామినేషన్ వేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళి రవిశంకర్ తన నామి నేషన్ పత్రాలను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు ప్రజలు తమ పార్టీ కి కేటాయించిన టార్చిలైట్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు తాను గెలిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు మహిళల సాధికారత కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి షర్మిల రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతిని గెలిపించండి

### సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని



బద్వేలు మేజర్‌న్యూస్: ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతిని అలాగే పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిల రెడ్డి ని గెలిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. సోమవారం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి నామినేషన్ సందర్భంగా రాధాకృష్ణ కళ్యాణమండపం నుండి సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకుడు చిన్ని మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచినటువంటి హామీలల్లో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు రాష్ట్ర విడిపోయిన తర్వాత అధికారపక్షం ప్రతిపక్షం రెండు పార్టీలు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఎన్నికలు అయిన తర్వాత శంకుస్థాపనలకు పరిమితమయ్యారన్నారు. అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ పైన పార్లమెంటులో ఒక్క నాయకుడు కూడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు ఆంజనేయులు,నాగార్జున రాయప్ప,సురేంద్ర మోక్షమ్మ,అనంతమ్మ మస్తాన్ బి,కైరున్ బి బాలమ్మ ,నాగమ్మ బాలస్వామి,రత్నమ్మ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# నిరాడంబరంగా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్

**ప్రజాస్వామ్య బద్దంగా నాయకులు వ్యవహరించాలి**

**కరోనా సమయంలో ప్రజలకు సేవ చేశా - ఏ పార్టీకి అయిన ఖచ్చితత్వం ఉండాలి**

**మైనార్టీలను కించపరిచే విధంగా మోదీ మాట్లాడితే బాబు సమాధానం ఏమిటి**

**చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలి - విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి**

**మొదటిపేజీ తరువాయి**



రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ స్టేట్ మెంట్ ఒక్క సారి చూస్తే ప్రజాస్వామ్య విలువలు కాలరాసే పరిస్థితులు ఏర్పాడ్డాయని తెలిపారు. మైనార్టీలను కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. దీనికి చంద్రబాబు నాయుడు ఏ విధంగా సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బాబు తప్పకుండా పరాభవం చెందుతారని ఆయన తెలిపారు. జగన్ పాలన సంక్షేమ పాలన అని, వచ్చే ఎన్నికల్లో జగన్ ను సిఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, శాంతియుతంగా, అందుబాటులో ఉండాలన్నారు. అభివృద్ధి విషయానికొస్తే రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు, సచివాలయాలు, ఆర్.బి.కె సెంటర్లు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. సంక్షేమ విషయానికొస్తే ఒక నియోజక వర్గానికి 2300 కోట్ల రూపాయలను డైరెక్టుగా ప్రజలకు అందుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ తెల్లవారక ముందే వాలీంటర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజక వర్గంలో ప్రజలు శాంతియుతంగా, కక్ష్యలకు, అరాచకాలకు దూరంగా ఉండాలని కోరుకుంటున్నారని అందుకు నాయకులు ప్రజాస్వామ్య బద్దంగా ఉండాలన్నారు. కఠిన సమయంలో ఎవ్వరు లేనప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఆసుపత్రిలో నిద్రించిన రోజులు ఉన్నాయన్నారు. ఒక నాయకుడు అయితే మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తామని, మరోక నాయకుడు రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని చెప్పడం చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. ఏ పార్టీకి అయినా ఖచ్చితత్త్వం ఉండాలన్నారు. ఖచ్చితత్వం లేని విధానాలు ఉన్నప్పుడు ఆ పార్టీ ఏ విదంగా ఉంటుందో ఒక్క సారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డిని ఎన్ని విధాలుగా వేధించిన కూడా నిలకడగా పరిపాలన చేశారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రాయచోటిలోని రింగ్ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డు, పరిశ్రమలు తీసుకుని రావడం, యూనివర్సిటీని పూర్తి చేయడం, చెరువులకు నీరు కల్పించడం చేస్తానని హామీ ఇచ్చారు. 15 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు చెప్పుకొని ఒక స్కీమ్ ఉందా అని ఆయన ప్రశ్నించారు. అవమానకరంగా మాట్లాడిన, నిందలు వేసిన వారి విజ్ఞతకే వదిలేస్తానని ఆయన తెలిపారు. తనపై చేస్తున్న ఆరోపణలు నిజం అని నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అందరం ఒకే తాటిపై పయనిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.

# రాముడు ఫుల్ జోష్...

**ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ... భానుడి భగ భగలను లెక్క చేయకుండా.. చిరు నవ్వులు చిందిస్తూ... నేనున్నా అని భరోసా ఇస్తూ... రాముడు ఫుల్ జోష్ తో ప్రచారంలో ముందుకు దూసుకొని పోతున్నారు. ఏ ఊరికి వెళ్లినా... ఏ వాడకు వెళ్లినా మహిళలు వీర తిలకం దిద్దుతూ హారతులతో ఆత్మీయ స్వాగతాలు పలుకుతున్నారు. ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి.. తాను గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇచ్చి రాయచోటి బాణి అసెంబ్లీలో వినిపిస్తా...**



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రోజు రోజుకు ప్రచారంలో ఊపందుకుంటున్నారు. ఏ ఊరికి వెళ్లినా అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతున్నారు. భానుడి భగ భగలను లెక్క చేయకుండా రాముడి వెంట ప్రచారంలో ముందుకు సాగుతూ టిడిపి సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకుఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సైకిల్ ప్రజారోగ్యానికి ఎంత మేలు చేస్తుందో ఆ విధంగానే తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమానికి అంతకంటే పెద్దపీట వేస్తుందని ప్రజలకు వివరిస్తున్నారు. రాంప్రసాద్ రెడ్డి 'సూర్య'తో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత మండిపల్లి నాగిరెడ్డి నుంచి రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచుకుని ఈ సారి ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇవ్వండి గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసి చూపిస్తానని చెబుతున్నారు. మండిపల్లి ట్రస్టును ఏర్పాటు చేసి ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని తెలిపారు. అదే విధంగా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు ఈ ట్రస్టు ద్వారా ఎంతో మేలు చేశానని తెలిపారు. టిడిపికి వస్తున్న ప్రజదరణను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తూ టిడిపి ప్రచార రథంపై కూడా దాదులు చేశారు. కానీ అవి ఏమి పట్టించుకోకుండా వారి విజ్ఞతకే వదిలేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఎండల్లో కూడా తన పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివని వారు రుణం తప్పకుండా తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. వైసీపీ పతనానికి నాంది పడిందని, గతం కంటే ప్రజా చైతన్యం వెల్లివిరుస్తోందని, ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు కొన్ని ప్రాంతాల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ప్రజలు మే 13వ తేదీ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని, తమ ఓటు ద్వారా రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఒక నిర్ణయానికి వచ్చారని చెప్పారు.

**అన్న కోసం తమ్ముడి ప్రచారం :**

ఆనాటి రాముడి విజయం కోసం సీతమ్మకు అండగా నిలిచిన వాడు లక్ష్మణుడైతే... ఈనాటి రాముదు విజయం కోసం వదినమ్మలకు అండగా నిలిచి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి మండిపల్లి రాప్రసాద్ రెడ్డిని గెలిపించాలని మండిపల్లి రాహుల్ రెడ్డి రాత్రింబవళ్లు ప్రచారం చేస్తున్నారు. రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులలో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలుకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరి శ్రీవిద్య, రాహుల్ రెడ్డి సతీమణి మండిపల్లి మైత్రి రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు.

**దద్దరిల్లిన రామాపురం :**

రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం, కన్నపు వాండ్ల పల్లె, రామాపురం టౌన్, పాత రామాపురంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచాలతో రామాపురం దద్దరిల్లింది. ప్రతి చోట పూల దండలు మంగళహారతులతో అభిమానం చాటుకున్న మహిళలు. తమ అభిమాన నాయకుడికి అదుగడుగునా పూలబాట పరిచారు. కనీవిని ఎరగని రీతిలో వేలాది మంది స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. రాముడు ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపిస్తే సంక్షేమంతో కూడిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి అందేలా చేస్తామని తెలియజేశారు.చిన్న సన్నకారు పరిశ్రమలను స్థాపించి స్థానిక యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, రాయచోటి పట్టణ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాగే తాగునీటి సమస్య తీర్చదానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## గువ్వల చెరువు ఘాట్‌లో ప్రమాదం




చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: కడప రాయచోటి మార్గంలో ఉన్న గువ్వల చెరువు ఘాటు మూడో మలుపు ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గరలో ఘాటు పై నుండి వస్తున్న ఒక బొగ్గు లారీ బ్రేక్స్ ఫెయిల్ అయ్యి టర్నింగ్ దగ్గర ఒక వెహికల్ పై పడిందిని దీంతో మహీంద్రా తహర్ వెహికల్ లో ఉన్న డ్రైవర్ లోపల ఇరుక్కుని ఉన్నాడని రెండు క్రేన్లు, జెసిపి సహాయముతో లారీని తీసి కారునందు ఇరుక్కుని ఉన్న డ్రైవర్ను హైడ్రాలిక్ కట్టర్ స్పీడర్ ల సహాయముతో సురక్షితంగా బయటికి తీసి అంబులెన్స్ లో పంపండి మైనదని స్థానిక పోలీసులు తెలిపారు రెస్క్యూ ఆపరేషన్ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివి రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సంజీవరాజు, సతీష్ మోహన్, జలీల్, కరీముల్లా, మురళీకృష్ణ, పవన్ కుమార్, రమేష్ నాయక్, శివ శంకర్, శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొన్నారు

## స్వచ్ఛందంగా రాజీనామాలు చేసిన వాలంటీర్లు

**ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్తాం**

కడప సిటి మేజర్ న్యూస్: పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం స్థానిక 48 డివిజన్ రామరాజు పల్లి సచివాలయం వాలంటీర్లు అందరూ ముకు మ్మడిగా కలిసి రాజీనామాలు సమర్పించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్, డివిజన్ ఇంచార్జ్ బంగారు నాగయ్య యాదవ్ సమక్షంలో వాలంటీర్లు మాట్లాడుతూ తామంతా గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వైయస్ జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా చేరడానికి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను సీఎం జగన్ మోహన్ రెడ్డి నియమించారని, వేతనం తక్కువైనా సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న తమపై గతంలో ప్రతిపక్షాలు నిత్యం విషం చిమ్మారన్నారు. చివరకు పింఛన్ కూడా తాము పంపిణీ చేయకుండా అడ్డుకున్నారన్నారు. అందువల్లే మనస్తాపంతో రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబుల్ రెడ్డి, కే.క్రిష్ణ, యస్.సుమన్, పి.రవితేజ, సుధాకర్, శివచంద్ర, వీర ప్రసాద్, ఈశ్వరమ్మ, విజిత తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటిన సాయి విద్యానికేతన్ విద్యార్థులు

**కరెస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు హర్షం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదవ తరగతి -2024 పరీక్షా పలితాల్లో మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె నందు గల సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 27 మంది 500పైగా మార్కులు సాధించి తిరుగులేని ఫలితాలు సాధించారన్నారు.అదేవిధంగా యం.పద్మప్రియ 600కిగాను 578 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలవగా,కె.పవన్ తేజ 577 మార్కులు,కె.భాను ప్రకాష్ 576 మార్కులు,సి.రెడ్డి వేణి 571,బి.జయహర్షిత 568 మార్కులు సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. గత రెండు దశాబ్దాలుగా పేద,మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్యను బోధిస్తు మంచి పలితాలను సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.టెన్త్ ఫలితాల్లో సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఉత్తమ స్థానంలో నిలిపిన విద్యార్థులకు,మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పాఠశాల పురోగతికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న విద్యార్థుల తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆహ్లాదకరమైన వాతా వరణంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

# వివాహేతర సంబంధంతో జంట హత్యలు

**పరారీలో నిందితుడు**
**మృతదేహాలను రాయచోటి ఆసుపత్రికి తరలించిన పోలీసులు**
**నిందితుల కోసం పోలీసులు గాలింపు**




రాయచోటి/చిన్నమండెం, మేజర్‌న్యూస్: వివాహేతర సంబంధం తోనే జంట హత్యల సంఘటన చిన్నమండెం మండలంలో సోమవారం నాడు చోటుచేస్తుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నమండెం మండలం ఎగువగొట్టి వీడు బలిజపల్లెకు చెందిన మహబూనిషా పెంపుడు కుమారుడు మహబూబ్ బాషా ఎగువగొట్టి వీడు కమ్మపల్లికు చెందిన ఆటో రెడ్డయ్య భార్యను రెండు సంవత్సరాల కిందట లేపుకొని వెళ్ళినాడు. అప్పుడు నుంచి ఆటో రెడ్డయ్య కక్ష పెంచుకొని గతంలో కూడా మహాబునిసాపై హత్య ప్రయత్నం చేయడంతో ఆమె తప్పించుకుంది. మరింత కక్ష పెంచుకున్న ఆటో రెడ్డయ్య సోమవారం నాడు ఎగువగొట్టి వీడు సబ్ స్టేషన్ సమీపంలో మహాబునిస సన్నిహితుడు అయినా డీలర్ రాయుడు (55)ను ఆటోతో గుద్ది అనంతరం కొడవలితో విచక్షణ రహితంగా నరికాడు. అనంతరం బలిజపల్లికు వెళ్లి మహాబునిసా ఇంటి సమీపంలో కొడవలితో మహాబునిసా (45) నరికి చంపి పరారయ్యాడు. సంఘటన తెలుసుకున్న చిన్నమండెం పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై చిన్నమండెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నవరత్నాలే మాకు శ్రీరామరక్ష

**వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు**



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్: వైకాపాకు నవరత్నాలే శ్రీరామరక్ష అని రైల్వే కోడూరు వైకాపా అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రైల్వే కోడూరు మండలంలోని ఓబనపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు డొక లేదన్నారు. కూటమి కూసాలను కూకటి వేళ్ళతో పీకేస్తామన్నారు. ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అన్నారు. ప్రజలకు వైసీపీ ప్రభుత్వంలో నేరుగా ఇంటికే పెన్షన్ రేషన్ బియ్యం తదితరాలను అందించడం జరిగిందన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో అనేక సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అవినీతికి తావు లేకుండా చేశామన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసి ప్రజల మన్నలను పొందామని తెలిపారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు సులభంగా ఉంటుందన్నారు. కూటమి అభ్యర్థి కుప్పకూలడం ఖాయం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం ఓబనపల్లి గ్రామపంచాయతీలోని అరుంధతివాడ,హరిజనవాడ ఎర్రమిట్ట ల నందు మరొకమారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ని, తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి అభ్యర్థించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, సుకుమార్ రెడ్డి, వైసిపి ఎంపీపీ ధ్వజా రెడ్డి, జయచంద్ర రాజు,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఉపసర్పంచ్ శివసాయి,ఎక్స్ ఎంపీపీ కనుపర్తి ఈశ్వరయ్య, ధనుంజయ నాయుడు, శ్రీనాథ్, నాగులు నాయుడు, నాగేశ్వర్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, బీసీ నాయకులు సిద్దయ్య, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో కూటమి అభ్యర్థి ఆరవ శ్రీధర్ దూకుడు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : ప్రచారంలో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ దూసుకుపోతున్నారు. మొదట బలిజ వీధిలో వెలిసి ఉన్న గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బలిజి వీధి, ఆంజనేయస్వామి గుడి వీధి చిన్నలాలాపేట తదితర వీధుల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ జనసేన అభ్యర్థి గెలుపు తో నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు జనసేన వైపు ఉన్నారన్నారు. వైసిపి విచ్ఛిన్నం కావడం, ఓడిపోవడం జరుగుతుందన్నారు. ప్రజలు అరాచకం, దాడులు, భూ కుంభకోణాలను రాష్ట్రంలో ప్రారదోలడానికి కూటమిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు వరికూటి నాగరాజు, పగడాల అంజనీ కుమార్, కొక్కంటి మహేష్, బిజెపి నాయకులు గడ్డం చంగల్ రాజు, బాల, తోట శ్రీనివాసులు, వాకచర్ల సుబ్బారావు, మహిళా నాయకురాలు పుష్పలత, ఉమాదేవి ,అనిత దీప్తి, మెహతాజ్, టిడిపి నాయకులుముస్లిం మైనార్టీ నాయకులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మోహిని అలంకారంలో
# జగన్మోహన సౌందర్యం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఆదివారం ఉదయం శ్రీ కోదండ రామస్వామి మోహిని అలంకారంలో ఒంటిమిట్ట పుర ప్రజలకు దర్శన భాగ్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టీటీడీ పరిరక్షణలో శ్రీ కోదండ రామస్వామిని నూతన వస్త్రాలతో వివిధ రకాల కనక భూషణ పుష్పతరువులతో మోహిని అలంకారంగా ముస్తాబు చేసి పల్లకిపై ఆసీనులను గావించారు. కేరళ వాయిద్యాల, ఆధ్యాత్మిక నృత్యాల, కోలాటాల మంగళ వాయిద్యాల నడుమ జగన్మోహనుని గ్రామోత్సవం నింగిని తాకింది. ఒంటిమిట్ట పుర ప్రజలు నీలి మేఘశ్యాముణ్ణి కనులారా దర్శించుకుని యధావిధిగా టెంకాయ కర్పూరం సమర్పించి ఆనందంతో పరవశించి పోయారు. రామ భజనల్లో నిమగ్నమయ్యారు. సాక్షాత్తు వైకుంఠం నుంచి శ్రీమన్నారాయణ మూర్తి ఏకశిలా నగర రాముని రూపంలో ప్రత్యక్షమై భక్తులను అనుగ్రహించాడా అన్నట్లుగా భక్తుల మనసుల్లో ప్రతిధ్వనులు ఊగిసలాడాయి. ఎంతో భక్తి పరవశ్యంలో జగదభిరాముని గ్రామోత్సవం సాగింది. చెక్కభజన బృందాలు చిన్నారుల నాట్య సవ్వడులలో, స్వామి వారిని కీర్తిస్తుండగా భక్తులు దర్శించడం జరిగింది. పురాణ విషయాల్లోకి వెళితే మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో రమనీయంగా అద్భుతంగా వర్ణింపబడింది. ఆనాడు రాక్షసులు దేవతలు అమృతం కోసం క్షీరసాగర మదనంగావిస్తారు. చివరికి అమృతం లభించింది. పంచుకోవడంలో దేవతలకు రాక్షసులకు కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించుటకై శ్రీమహావిష్ణువు మోహిని రూపదారియై దేవతల పక్షపాతిగా నిలబడి అమృతం పంచుతూ మోహిని రూపంలో శ్రీమహావిష్ణువు దర్శనమిస్తాడు. తనకు భక్తులు కాని వారు ఆ మాయలో ఉంటారని ప్రసన్నులైనవారు ఆ మాయను సులభంగా దాటగలరని మోహిని రూపంలో ఉన్న శ్రీ కోదండరామస్వామి భక్తులకు తెలియజేస్తున్నారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, సూపర్డెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ సిబ్బంది రాజేంద్ర నాయక్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వినోద్ భక్తజన బృందం తదితరులు పాల్గొన్నారు.

# సీయం జగన్‌తోనే సంక్షేమ పాలన

**గల్ఫ్ కన్వీనర్ ఎన్నారై బీ.హెచ్ ఇలియాస్**



చెన్నూరు, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని గల్ఫ్ కన్వీనర్ ఎన్నారై బీ.హెచ్ ఇలియాస్ అన్నారు. సోమవారం రాత్రి ఆయన కమలాపురం శాసన సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మైనార్టీ కాలనీలో మైనార్టీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్ళీ వైసీపీకి పట్టం కట్టాలని చెప్పే ధైర్యం ఒక జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.మైనారిటీ కాలనీలలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు.అవ్వ తాతలకు, ఒకటో తేదీననే వాలంటీర్లచే పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కుల,మత,పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని ఆయన అన్నారు.అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కువైట్ వైసిపి కో కన్వీనర్ షా హుస్సేన్, ఫారుక్, నయీమ్, ఆరీఫ్, మైనార్టీ నాయకులు అన్వర్ భాష, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ,కరీం, ఫషీర్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని చూసి మళ్లీ జగనన్నను ఆశీర్వదించండి



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పినటువంటి మేనిఫెస్టోను 99% శాతం అమలు చేశాడని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాడని రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందివ్వాలనే ఉద్దేశంతో అమ్మబడి, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా , విద్యార్థులకు వసతి దీవెన గోరుముద్దలాంటి పథకాలు అందించి చదువుకునే విద్యార్థులకు, మహిళలకు, ముఖ్యంగా రైతులకు రైతు భరోసా లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనటువంటి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను గ్రామంలోనే అన్ని సమస్యలు పరిష్కారమయ్యేటట్లు చేసినటువంటి ముఖ్యమంత్రిగా దేశ చరిత్రలో ఎవరు లేరని ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రతి ఇంటికి పార్టీలకు ,కులాలకు అతీతంగా లబ్ధి చేకూరాయో చూడాలని రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవడానికి వీలుగా స్కూళ్లలో అన్ని వసతులు ఏర్పాటు చేసి 'నాడు నేడు' వ్యవస్థను ప్రవేశపెట్టినటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తప్పకుండా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి రాష్ట్రంలో వైస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా అట్లూరు మండలంలోని మాడుపూరు పంచాయతీ పరిధిలోని సూరాయి పల్లె, కుమ్మర వారి పల్లె కోనరాజుపల్లె ,చిన్నరాచపల్లి గ్రామాలలో అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అలాగే కడప వైసిపి ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి ని గెలిపించాలని అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బాల ముని రెడ్డి , జె సి ఎస్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి ఏపీ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి సిద్ధవటం పెంచల్ రెడ్డి కోన రాజు పల్లె సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నమాచార్య పీజీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



రాజంపేట, మేజర్‌న్యూస్: అన్నమాచార్య పీజీ కళాశాలలో ఎంసీఏ విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న చింత శివకృష్ణయ్యకు రాయలసీమ యూనివర్సిటీ, కర్నూలు వారిచే పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.జే. సమతానాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాన్ ఎఫిషియంట్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ బేస్డ్ రూట్ ఆప్టిమైజేషన్ మోడల్ ఇన్ మొబైల్ అడాక్ నెట్ వర్క్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని, ఈయన డాక్టర్ అరిగె సుబ్రమణ్యం (లేట్), డాక్టర్ ఎన్ గీతాంజలి, డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ , శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం వారి ఆధ్వర్యంలో ఈ పీహెచ్.డీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. వీరి పరిశోధనను కంప్యూటర్ నెట్ వర్క్స్ లో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, అధ్యాపక బృందం చింతా శివకృష్ణయ్యను

## జగనన్న పరిపాలనపై నమ్మకం ఏర్పడింది

### వెలవలిలో వైసీపీ ప్రచారానికి విశేష స్పందన



రాజుపాళెం మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంత్రం వెలవలి గ్రామంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన తనయుడు రాఘవేంద్ర రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు ,వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. గత జగనన్న పరిపాలనపై ప్రజలకు పూర్తిగా నమ్మకం ఏర్పడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీని సాధిస్తుందన్నారు. ఇప్పుడు అందించిన సంక్షేమ పథకాలే కాకుండా రాబోయే రోజుల్లో జగనన్న ముఖ్యమంత్రి అయితే మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రాజారాం రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి మండల వైసీపీ నాయకులు గౌతమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి మధుసూదన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి చలపతి రెడ్డి జగదీష్ రెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గత శనివారం కరుణాకర్ యాదవ్ నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న సమయంలో లోపలికి నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు కేవలం నలుగురిని అనుమతిస్తామని చెప్పి, పోలీస్ శాఖ వారు రెవెన్యూ శాఖ వారు అభ్యర్థులకు తెలిపారు. సోమవారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా వైఎస్ఆర్సిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నామినేషన్ వేయడానికి తన వెంట ఆరు మంది అనుచరులను తీసుకొని లోపలికి వెళ్ళగా దాన్ని పోలీస్ శాఖ వారు రెవెన్యూ శాఖ వారు అనుమతించారు అంటే మిగతా అభ్యర్థులకు లేని అర్హత ఏమిటి రాచమల్లు ఉన్న అర్హత ఏమిటి వారిని ఆరు మందిని అనుమతించడం వల్ల మిగతా అభ్యర్థులందరూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే. ఎన్నికల అధికారులు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రెస్ మీట్ పెట్టి ధర్నా చేస్తామని కరుణాకర్ యాదవ్ తెలిపారు. దీన్ని మిగతా అభ్యర్థులందరూ తీవ్రంగా ఖండించారు.

## విప్లవ శిఖరం లెనిన్ ఆశయసాధనకు కృషి చేద్దాం: పిడిఎస్‌యు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: కామ్రేడ్ లెనిన్ మహనీయుని సేవలు చిరస్మరణీయం అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ పేర్కొన్నారు. కడప నగరంలోని సోమవారం నాడు పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలళయంలో లెనిన్ 154వ జయంతి సందర్బంగా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ...రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి రష్యాలో బోల్షవిక్ రష్యాలో విప్లవాన్ని విజయపథంలో నడిపి నటువంటి ఘనత కామ్రేడ్ లెనిన్ అని పేర్కొన్నారు రష్యాలో ఫ్యూడలిజం వ్యతిరేకంగా సేద్యపు బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి శ్రామికవర్గ విముక్తి కొరకు అలుపెరుగని పోరాటం చేసినటువంటి ఘనత కామ్రేడ్ లెనిన్ అన్నారు కామ్రేడ్ లెనిన్ 1870 ఏప్రిల్ 22న రష్యాలోని మాస్కోలో రైతు కుటుంబంలో జన్మించాడు విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై యూనివర్సిటీలో లా చదువు తుండగానే లెనిన్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో పాల్గొనడం ఎంతో ఆయనను యూనివర్సిటీ నుండి డిస్మిస్ చేయ డం జరిగింది కార్ల్ మార్క్స్,ఎంగెల్స్ రూపొందించిన మార్స్ మార్క్సిజం సిద్ధాంతాన్ని మరింత మరింత అభివృద్ధి చేసి దానిని మార్క్సిజాన్ని సజీవ మార్గదర్శిగా దాని ఆయుధంగా మలచుకుని రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేశాడని తెలిపారు లెనిన్ సిద్ధాంత కర్త ఆచరణ ఆదర్శ విప్లవ భావాలు గల నాయకుడిని ఆయన ప్రపంచంలో ఉన్నటువంటి విప్లవకారులకు ప్రేరణ స్ఫూర్తిదాయకం ఆయన సిద్ధాంతాలు సూత్రాలు చిరస్మరణీయం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర నాయకులు విగ్నేష్,సాయి సందీప్, పరమేష్, సుమన్, మనోజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రవీంద్ర విద్యార్థులు ప్రభంజనం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో మిట్టమది వీధిలోని శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం 2024 మార్చి నందు జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ రవీంద్ర విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. టి. వాసుదేవరెడ్డి 600కు గాను 594 మార్కులు సాధించి, పట్టణ ద్వితీయ స్థానం సాధించాడు. పి రామ్ చరన్, జి . నిఖిల్ 591 మార్కులు సాధించారు. 64 మంది విద్యార్థులు హజరుకాగా 43 మంది విద్యార్థులు 500 పైగా సాధించారు. అత్యున్న తమార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెట్లు పల్లేటి ప్రభాకర రెడ్డి, విష్ణుకుమార్ రెడ్డి, ప్రదానోపాధ్యాయులు ఖాదర్ వల్లి,బాలపవన్, పుష్పరాణి, అభినందించారు. ఈ సందర్భంగా పల్లేటి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతోకూడిన అర్థవంతమైన బోధనే ఈ విజయాలకు కారణమన్నారు.

## శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం



సిద్ధవటం,మేజర్‌న్యూస్ : శ్రీ నలంద స్కూల్ విద్యార్థిని బండి యశస్విని 575 మార్కులు సాధించి స్కూల్ మొదటి స్థానంలో నిలిచినది, టీ భార్గవి 574 మార్కులతో ద్వితీయ స్థానం మరియు బి. ఐశ్వర్య 564 మార్కులు సాధించి పాఠశాల తృతీయ స్థానంలో నిలిచింది .అలాగే పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 12 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు.462 మార్కుల నుండి 499 మార్కుల మధ్య 10మంది విద్యార్థులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మరియు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## క్యాన్సర్ బాధితులకు కేశాలు వితరణ చేసిన చిన్నారులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్,సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స సేవలతోపాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు,చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనస్సును చాటుకుంటున్నారు.బెంగళూరు కు చెందిన గురు ప్రసాద్,రజిత దంపతుల కుమార్తె తేజశ్విని, వాయల్పాడుకు చెందిన స్నేహలతలు సోమవారం హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు.కేశాలు దానం చేసిన తేజశ్విని, స్నేహలతలకు ప్రశంసాపత్రాలతోపాటు పూలమొక్కలు బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులు కోసం ఇప్పటికి 45 మంది కేశాలు దానం చేశారు అని,రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ బాధితులకు విగ్గులు తమ సంస్థ ఉచితంగానే అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఇలియాజ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షల పంపిణీ



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధిగ్రస్తులకు పంపిణీ లెప్రా ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పాదరక్షలు పంపిణీ చేశారు. సోమవారం డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు పీహెచ్‌సి నల్లపురెడ్డిపల్లి, పీహెచ్‌సి భాకరాపురం, నగరిగుట్టలో అంగవైకల్యం కలిగిన 11మంది కుష్ఠువ్యాధిగ్రస్తులకు సూక్ష్మకణ రబ్బరుతో తయారుచేసిన పాదంక్షలు పంపిణీ చేయడం జరిగింది. వీటిని వాడటం వల్ల అరికాళ్ల పగుళ్లు, గాయాల నుండి రక్షణ కలుగుతుంది. మెత్తని అనుభూతి కలుగుతుంది. శరీర బరువు సమతుల్యంగా ఉంటుందని జిజిహెచ్ ప్రిన్సిపాల్ డా. శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైయస్సార్ జిజిహెచ్ ప్రిన్సిపల్ డా. సౌజన్య, డా. నవీన్, డీపీఎంఓ సుబ్బారెడ్డి, ఎంపిహెచ్ఈఓ సతీష్, ఐసీటీసీ, టీబీ స్టాఫ్, ఆశాలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన అబ్జర్వర్




మదనపల్లె మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ అభ్యర్థుల గణాంకాల అబ్జర్వర్ రవీందర్ కుమార్ సోమవారం మదనపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఆర్డీఓ హరిప్రసాద్ తో కలసి మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థుల వివరాలు, వారికి సంబంధించిన జమా, ఖర్చుల వివరాలను అబ్జర్వర్ స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి ప్రసాద్ ను రవీందర్ కుమార్ అడిగి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 22: తంబళ్లపల్లి నియోజక వర్గంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని తంబళ్లపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంఎన్‌చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తొలుత మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తంబళ్లపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటి పాలకులు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజలకు శిరోభారంగా తయారైనట్లు చెప్పారు. రాష్ట్రంలో షర్మిల సారథంలో కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని ప్రజాదరణ కాన వస్తోందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తడాఖా చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని నేటి పాలకులు నాటి కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన నాయకులేనని అయిన కాంగ్రెస్ పార్టీకి నాయకులు కొదవ లేదన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోటలో రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నిర్వహించిన బహిరంగ సభకు విశేష స్పందన లభించిం దని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం తంబళ్లపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నేడు పార్టీ మేనిఫెస్టో లోని రైతులకు రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి మహిళకు బ్యాంకు బ్యాలెన్స్ తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట కమ్యూనిస్టు పార్టీ నేతలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో వైసిపి విధ్వంసపాలను ఎదుర్కొందాం

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:అడుగడుగునా అవినీతికి భూకబ్జాలకు పాల్పడుతున్న వైయస్సార్సీపి అరాచక పాలనలో అంత మొందించేందుకు నాయ కులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపించాలని కడప పార్లమెంటు అభ్యర్థి చదివిరాళ్ల భూపేష్ రెడ్డిని గెలిపించేందుకు టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మరాజు పల్లె పంచాయతీకి చెందిన ఎత్తి రాజుపల్లె గాండ్ల తిమ్మాయపల్లికి ఎస్సీ కాలనీకి చెందిన తదితర గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా స్థానికంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజ యమ్మ మాట్లాడుతూ అధికారంలో ఉన్న నేతలు స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని తప్పులు చేస్తూ ఉంటారని జగన్మోహన్ రెడ్డి మాత్రం వ్యవస్థలను నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నాడని ఈ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విగాథం కలిగిస్తాయని అన్నారు రానున్న సార్వతీక ఎన్నికలలో దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని గెలిపించడం ద్వారా రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు తిమ్మరాజుపల్లె పరిసర గ్రామాల ప్రజలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు నాయకులకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో బద్వేలు మండల పార్టీ అధ్యక్షులు టీవీఎస్ రవికుమార్ రెడ్డి మాజీ డీలర్ సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ గాజులపల్లి రామసుబ్బారెడ్డి గుంతపల్లి జ్ఞానయ్య గారి వెంకటసుబ్బయ్య వెంకటసుబ్బారెడ్డి బీజ వేముల చంద్రారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొజ్జ రోశన్నకు మద్దతుగా ప్రచారం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ళ మండల ప్రెసిడెంట్ నాగేంద్ర ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. రంగ సముద్రం పంచాయతీ నగర్ కాలనీలో బొజ్జ రోషన్నకు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు వేసి గెలిపించా లని ప్రజలను అభ్యర్థించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో- కన్వీనర్ పందరి, జిల్లా విశ్వకర్మ యోజన కన్వీనర్ రమణాచారి, మండల్ జనరల్ సెక్రటరీ జయరాం, టీడీపీ నాయకులు సుబ్బా రావు, ఎంపీ టీసీ రమణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్తను ముఖ్యమంత్రిని చేసుకుందాం

## ఎన్నికల ప్రచారం చేపట్టిన డాక్టర్ ఇసి దినేష్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: సంక్షేమ పథకాల సృష్టికర్తను మరో సారి ముఖ్యమంత్రినీ చేసుకుందాం అని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నిరంతరం కొన సాగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రినీ చేసుకో వాల్సిన అవసరం ఉందని ముఖ్య మంత్రి బావమరది డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి అన్నారు. సోమవారం వేముల మండలంలోని గొందిపల్లెలో ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి బావమరిది ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గొంది పల్లె లో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అడుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన మంచిని ప్రజలకు వివరించారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని, కులమతాలకు, వర్గాలకు, ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షే మాన్ని ప్రతి ఒక్కరికీ అందించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరొక సారి ఆశీర్వదించి పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను దినేష్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివారెడ్డి, గ్రంథాలయ ఛైర్ పర్సన్ ఉషారాణి, సీనియర్ నాయకులు బయపురెడ్డి, మండలా ధ్యక్షురాలు చల్లా గంగా దేవి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థులను గెలిపించండి



వేముల. మేజర్ న్యూస్: పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీటెక్ రవిని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డిలను గెలిపించండి మళ్ళీ రామరాజ్యాన్ని సాధిద్దాం అంటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్ల పార్థ సారథి రెడ్డి అన్నారు. సోమవారం వేముల మండలంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలకు వేముల మండలం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్ల పార్థసారథి రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్థసాదిరెడ్డి అభ్యర్థులు ప్రజలను మాట్లాడుతూ ఒక్కసారి పులి వెందుల నియోజవర్గంలో తెదేపా వారికి కూడా అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. మీరు చేసిన అభివృద్ధి కంటే రెట్టింపు అభివృద్ధి చేయకపోతే ఇంక ఇప్పుడే కానీ మాకు ఓటు కూడా వేయొద్దని వారు ప్రజలను కోరారు. అంతకుమునుపు ప్రచారానికి చేసిన అభ్యర్థులకు ఇరువురికి పార్థ సారథి రెడ్డి మహిళల ద్వారా హారతిస్తూ స్వాగతం పలికారు. తెదేపాకు ఓటు వేయండి మళ్ళీ మన రాష్ట్రంలో రామరాజ్యాన్ని తెచ్చుకుని సమిష్టిగా అభివృద్ధి వైపు నడుస్తామని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల పూర్తి స్థాయి అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం



లింగాల. మేజర్ న్యూస్: పులివెందుల ఎమ్మెల్యేగా టీడీపీకి ఒక్క అవకాశం ఇవ్వండి అని పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)సతీమణి లతా రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. లింగాల మండలం చిన్నకుడాల, రామన్నూతల గ్రామాల్లో బీటెక్ రవి సతీమణి లతారెడ్డి, టీడీపీ నాయకులు దేవిరెడ్డి సంజీవ్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి పులివెందుల ఎమ్మెల్యే, కడప ఎంపీ అభ్యర్థులు బీటెక్ రవి, భూపేష్ రెడ్డిలను గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని కోరారు. వైసీపీ అసత్య ఆరోపణలు, బూటకపు హామీలు నమ్మొద్దు అని వారు తెలిపారు. పులివెందుల లో వైయస్ కుటుంబ సభ్యులకు ఎన్ని పదవులు కట్టబెట్టిన వారి స్వార్థం, అవినీతి సంపాదన కోసం పాలన సాగించారన్నారు. పులివెందులలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు కూడా కల్పించలేదన్నారు. పులివెందుల పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించాలంటే టీడీపీ ని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, చిన్నకుడాల, రామన్నూతల పల్లె టీడీపీ నాయకులు, మండలం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి అభివృద్ధికి పెద్దిరెడ్డి కుటుంబం చేసింది శూన్యం

## టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి ప్రాంత అభి వృద్ధికి పెద్దిరెడ్డి కుటుంబం చేసింది శూన్యమని రాజంపేట పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. సోమ వారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం మదనపల్లెలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్సి, సిఏఏ బిల్లులకు భాజపా మద్దతు ఇచ్చిందని ఆపార్టీ తరపున పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డికి డిపాజిట్లు కూడా రావని చెప్పడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.ఆ బిల్లులకు ఎంపీగా మిథున్ రెడ్డి,రాజ్యసభలో విజయ్ సాయి రెడ్డి మద్దతు తెలిపి బిల్లులు అమలయ్యేలాగా చేశారని,ఇప్పుడు ఆ బిల్లులతో తమకేమీ సంబంధం లేనట్లుగా పెద్దిరెడ్డి మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డిని తీసేసిన తహసిల్దారు అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాలుగా మంత్రి పెద్దిరెడ్డి చెప్పిన వ్యక్తులే మదనపల్లిలో ఎమ్మెల్యేగా ఉన్నారని ఆరోజు నిమ్మనపల్లికి గానీ,రామసముద్రానికి కానీ డబుల్ రోడ్డులేయాలని గుర్తుకు రాలేదని,ఇప్పుడు ఎన్నికైతే వేస్తానని ప్రజలను మభ్యపెడు తున్నాడని ప్రజలు ఇతని మాటలను విశ్వసించడం లేదన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి మదనపల్లి ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశాడని, కనీసం మదనపల్లిని జిల్లా చేయడంలో పూర్తి విఫలమయ్యారన్నారు.బెంగళూరు-రాయచోటి-కడప రైల్వే లైన్ పూర్తి చేయడంలో 10 సంవత్సరాలుగా మిథున్ రెడ్డి ఘోరంగా విఫలం చెందాడని, మదనపల్లి ప్రాంతానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని, కనీసం సమ్మర్ స్టోరీ ట్యాంకు కూడా పూర్తి చేయలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎంపీ మిథున్ రెడ్డి,వైసీపిని ఓడించాలన్నారు. తెలుగుదేశం అధికారంలో వస్తే మదనపల్లెను జిల్లా చేయడంతోపాటు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి,మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న, మునెప్ప గౌడ, చలపతిరావు (టిఎన్టియుసి), రెడ్డప్ప, సురేంద్ర, బుజ్జి, సోమశేఖర్ నాయుడు,మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి

## బద్వేలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి



బద్వేలు మేజర్ న్యూస్: ఎస్సీ బిసి ఎస్టి మైనార్టీలు అభివృద్ధి కావాలంటే ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయజ్యోతి బద్వేలు ఆర్.ఓ.ఆకుల వెంకటరమణ కు నామినేషన్ సమర్పించారు ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మీడియా కార్యదర్శి డాక్టర్ తులసి రెడ్డి సిపిఎం సిపిఐ నాయకులు ఉన్నారు నామినేషన్ సమర్పించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ 125 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేద ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు బద్వేలు నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించాలని ఈసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించి ప్రజా సేవ చేయడానికి అవకాశం కల్పించాలని విజయ జ్యోతి ప్రజలను కోరారు అలాగే కడప పార్లమెంట్ అభ్యర్థి షర్మిల రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆమె తెలిపారు.

### భారీ ర్యాలీ

విజయజ్యోతి నామినేషన్ సందర్భంగా సోమవారం బద్వేల్ పట్టణంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక నెల్లూరు రోడ్డులోని సిపిఐ పార్టీ కార్యాలయం నుండి పోరుమామిళ్ల రోడ్డులోని ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది.అనంతరం ఆర్. ఓ.ఆకుల వెంకట రమణకు విజయజ్యోతి నామినేషన్ పత్రాలు అందించారు ర్యాలీ సందర్భంగా పట్టణం కిక్కిరిసిపోయింది పెద్ద ఎత్తున జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వెలవెలబోతున్న పొలతల కనిపించని పచ్చదనం

## సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న భక్తజనం





బండెన్న స్వామి దగ్గర అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతం, విస్తరాకులను తింటున్న ఆవులు. శివాలయం ముందర చెట్లు తొలగించిన భూమి

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రముఖ శై వ క్షేత్రమైన పొలతల మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో మల్లేశ్వర స్వామి, అక్కదేవతలు, బండెన్న స్వాములు కొలువై ఉన్నారు. గతంలో ఈ క్షేత్రాన్ని సందర్శించేందుకు భక్తులు ఉత్సాహం కనబరిచేవారు. ఎందుకంటే పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం అక్కడ ఉండేది. పిల్లలు పెద్దలు అక్కడ ఆనందంగా గడిపేవారు. ప్రస్తుతం ఆ పచ్చని చెట్లు కనుమరుగవ్వడంతో భక్తులకు నీడ లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పుడు వేసవికాలం కావడంతో ఎండవేడికి తాళలేక దేవుని దర్శనం అయిన వెంటనే వెను తిరుగుతున్నారు. గతంలో అక్కదేవతల గుడి, బండెన్న గుడి ప్రాంతంలో పెద్ద చెట్లు భక్తులకు నీడనిచ్చి ఆశ్రయం కల్పించేవి. ఇక్కడ ఉన్న చాలా చెట్లను కొట్టివేశారు. మరికొన్ని చెట్లు చనిపోవడం జరిగింది. దీంతో అక్కడి వాతావరణం వేడెక్కడంతో భక్తులకు తిప్పలు తప్పడం లేదు. భూముల ఆక్రమణ : శివాలయం తూర్పు భాగంలో ఉన్న భూములను కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించుకుని అక్కడ ఉన్న పెద్ద చెట్లను జెసిబి లతో తొలగించి చదును చేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో నివసించే జింకలు, కుందేళ్ళు, నెమళ్లు, కొండ కోళ్లు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇబ్బంది పడుతున్న ఆవులు: ఈ క్షేత్రానికి పలువురు దాతలు ఆవులను విరాళంగా అందజేస్తున్నారు. స్వార్థపరులు భూములను ఆక్రమించి అక్కడ ఉన్న చెట్లను కొట్టివేయడంతో పశుగ్రాసం లేక ఆవులు అవస్థలు పడుతున్నాయి. దీంతో ఆవులు ఆకలికి తట్టుకోలేక భక్తులు పారవేసిన విస్తరాకులను తిని తమ కడుపు నింపుకుంటున్నాయి. విస్తరాకులలో ఉన్న ప్లాస్టిక్ మూలంగా పలు ఆవులు చనిపోతున్నాయని భక్తులు తెలిపారు.

**ఆదాయమున్నా అభివృద్ధి ఏదీ? :**

పొలతల క్షేత్రానికి ఏటా లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నా భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బండెన్న స్వామి దగ్గర దుర్గంధం వెదజల్లుతున్నా విధి లేని పరిస్థితుల్లో భక్తులు అక్కడే వంట చేసుకొ ని ఆరగిస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుని పొ లతల క్షేత్రంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# పది ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల విజయభేరి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదవ తరగతి-2024 పరీక్షా ఫలితాలలో పట్టణంలోని,ఎస్‌బీ కాలనీ నందు గల న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మంజుల,ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ మొత్తం 48 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 23 మంది విద్యార్థులు 600 మార్కులకుగాను 500పైగా మార్కులు సాధించడంతోపాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు.ముఖ్యంగా చందన సాయి శ్రీ 573,కీర్తి 570,చతురిత 567 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు.ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తూ తమ పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంచుతున్నారన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.తమ పాఠశాలకు ఇంత గొప్ప ఫలితాలను అందించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు,ఇందుకు దోహదపడిన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఇందులో భాగంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైయస్ ప్రమీలమ్మ



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయుచున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి వైయస్ ప్రమీలమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో వైసీపీ నాయకుడు డేని సుజాత ఆధ్వర్యంలో వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ప్రచారానికి వచ్చిన ప్రమీలమ్మకు కాలనీవాసులు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో ఆమె ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధి వాటికి సంబంధించిన వివరాలను ఆయా కుటుంబ సభ్యులకు వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో వైయస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం తప్పకుండా వస్తుందని అప్పుడు మరింత అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభారతి హైస్కూల్ విద్యార్థుల విజయదరహాసం

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సేతు



మదనపల్లె,మేజర్‌న్యూస్ : విజయాలకు వారధిగా మారిన విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయ దుంధుబి మోగించారు. సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఫలితాలలో 600 మార్కులకుగాను కె.వైష్ణవి 594 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు.అలాగే 500 మార్కులకుపైగా 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు.సబ్జెక్టుల వారీగా తెలుగులో ఆరు మంది, గణితంలో 13 మంది,సోషల్ స్టడీసులో ముగ్గురు వందకు వంద మార్కులు సాధించడం జరిగిందని వెల్లడించారు. ఇందుకు కారకులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులకు,విద్యార్థులకు డాక్టర్ ఎన్. సేతు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు రుణపడి ఉంటామన్నారు. అనంతరం డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, బాస్ అధ్యక్షులు పిటియం శివ ప్రసాదులు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నాణ్యమైన విద్యను బోధిస్తు,వారిని విజయతీరాలకు చేర్చడంలో చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సాయి శేఖర్ రెడ్డి,చల్లపల్లి నరసింహ రెడ్డి,మనోహర్ నాయుడు,శ్రీ చందు, విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పది పరీక్ష ఫలితాల్లో సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విజయ దుందుభి



కలసపాడుమేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 2023- 24, 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 600 కి గాను 592 మార్కులను వెంకట సాయి కైవసం చేసుకొని మండల టాపర్ గా నిలిచారు. అలాగే రెండవ స్థానంలో 600 కు గాను 587 మార్కులు బి విష్ణు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.500 కు పైగా 34 మంది విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించారు. వీరి తల్లిదండ్రులను, మరియు పాఠశాల అధ్యాపక బృందాన్ని యాజమాన్యం ప్రిన్సిపల్ చిత్త,ప్రభావతి గారు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, మారుమూల మండలంలో కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తూ ఐఐటి ఫౌండేషన్ లో చక్కటి అధునాతన సాంకేతిక విద్య ప్రమాణాలతో పాఠశాలను ముందుకు తీసుకపోవాలని సంకల్పంతో నిత్యం విద్యార్థులతోనే ఉంటూ చక్కటి స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగిపోయి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని అనుకున్న స్థాయిలో విద్యార్థులు మంచి మార్కులతో పాస్ కావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం ప్రధమ, ద్వితీయ,విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

# నామినేషన్ దాఖలు చేసిన వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్

మదనపల్లె, మేజర్‌న్యూస్ : వైఎస్సార్సీపి మదనపల్లి నియోజకవర్గం అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ఒక్కో అభ్యర్థి మూడు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చునన్నారు.ఇందులో భాగంగా తాను ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు.త్వరలో జరుగబోవు ఎన్నికల సంగ్రామంలో వైఎస్ఆర్సిపి ఏకపక్షంగా విజయం సాధించబోతోందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ విజయానికి సోపానాలన్నారు. ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి,తద్వారా ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను అఖండ మెజారిటీతో విజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం తదితరులు పాల్గొన్నారు.

